# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 9, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు






జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే

16లో

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే



# కాళేశ్వరం నిర్మాణంతో అప్పుల పాలు

**గత ప్రభుత్వంలో అనేక తప్పుడు నిర్ణయాలు**

**గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం వెనుకంజ**

**పోలీస్ క్వార్టర్స్‌లో పెట్రోల్ బంక్ త్వరగా నిర్మించాలి**

**వినియోదారులకు ఎంతో ఉపయోగకరం**

**మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

2లో

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో రాష్ట్ర అప్పుల పాలు అయిందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇందిరా భవన్ లో మాజీ మంత్రి వర్యులు జీవన్ రెడ్డి సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో న్యూ బస్టాండ్ నుండి ఓల్డ్ బస్టాండ్ వరకు రద్దీ ఎక్కువ ఉండడం వలన ఈ మధ్యలో ఒక్క పెట్రోల్ బంక్ కూడా లేదు మరియు ప్రజల రద్దీ రోజురోజుకి పెరిగిపోతుంది పేర్కొన్నారుకాబట్టి పట్టణ పోలీస్ స్టేషన్ ముందు ఉన్నటువంటి పోలీస్ క్వార్టర్స్ యందు గతంలో జిల్లా పోలీస్ అధికారులు పెట్రోల్ బంక్ ఏర్పాటు గురించి చర్యలు తీసుకున్నారు అని తెలిసినది అన్నారు.



2లో

## వారం రోజుల్లో మేడారం వస్తా..సీఎం రేవంత్

**మేడారం ఆలయ అభివృద్ధిపై సీఎం సమీక్ష**

మేడారం ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను సీఎంకు వివరించిన అధికారులు



## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

ప్రజావాణి ఫిర్యాదులు 29.. కలెక్టర్ బి. సత్య ప్రసాద్


జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త : ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. సోమవారం కలెక్టరెట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్, ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు.

2లో

## వరద ఉధృతికి నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు

**ఎండుతున్న పంట పొలాలు!! జనరేటర్ ద్వారా నీటి పారకాలు**

గంభీరావుపేట, ప్రభాతవార్త: రైతులకు కష్టాలు తప్పడం లేదు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఉధృతంగా ప్రవహించిన మానేరు వాగు రైతులకు కష్టాలు మిగిల్చింది. వరద ఉధృతికి గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట పంట పొలాల్లో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. బోరు బావుల్లో పుష్కలంగా నీరు ఉండి విద్యుత్ సరఫరా లేకపోవడం పొట్టకు వచ్చిన పంటలు కళ్ళు ఎదుట ఎండుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పది రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు నర్మాల ఎగువ మానేరు ఉప్పొంగి ప్రవహించి తద్వారా భారీగా వచ్చిన వరద నీటితో గ్రామంలోని వ్యవసాయ పొలాల వద్ద విద్యుత్ స్తంభాలు, లైన్లో కొట్టుకపోయాయి.



2లో

### కాళేశ్వరం నిర్మాణంతో

# రాష్ట్రం అప్పుల పాలు

## గత ప్రభుత్వంలో అనేక తప్పుడు నిర్ణయాలు
## గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం వెనుకంజ
## పోలీస్ క్వార్టర్స్ లో పెట్రోల్ బంక్ త్వరగా నిర్మించాలి
## వినియోదారులకు ఎంతో ఉపయోగకరం
## మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో రాష్ట్ర అప్పుల పాలు అయిందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇందిరా భవన్ లో మాజీ మంత్రి వర్యులు జీవన్ రెడ్డి సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో న్యూ బస్టాండ్ నుండి ఓల్డ్ బస్టాండ్ వరకు రద్దీ ఎక్కువ ఉండడం వలన ఈ మధ్యలో ఒక్క పెట్రోల్ బంక్ కూడా లేదు మరియు ప్రజల రద్దీ రోజురోజుకి పెరిగిపోతుంది పేర్కొన్నారుకాబట్టి పట్టణ పోలీస్ స్టేషన్ ముందు ఉన్నటువంటి పోలీస్ క్వార్టర్స్ యందు గతంలో జిల్లా పోలీస్ అధికారులు పెట్రోల్ బంక్ ఏర్పాటు గురించి చర్యలు తీసుకున్నారు అని తెలిసినది అన్నారు. పోలీస్ క్వార్టర్స్ స్థలాన్ని కమర్షియల్ గా మరియు వాణిజ్యపరంగా వాడుకునీ దాని ద్వారా వచ్చే ఆదాయాన్ని పోలీస్ డిపార్ట్మెంట్ కు మరియు పోలీసు కుటుంబాలకు ఆదుకునేందుకు వీలుగా ఉంటుంది మరియు యావర్ రోడ్డుపైన ట్రాఫిక్ రద్దీ తక్కువ అయ్యే అవకాశం ఉంటుంది అన్నారు 2023 సంవత్సరంలోనే అట్టి స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు గురించి టెండర్లు పిలిచినప్పటికీ ఏ విధమైన నిర్ణయం తీసుకోకపోవడంతో అట్టి నిర్ణయం అలానే నిలిచిపోయింది అన్నారు.ఓల్డ్ బస్టాండ్ సమీపంలోని పోలీస్ క్వార్టర్స్ యందు రోడ్డు వైపు



పెట్రోల్ డీజిల్ పంపు ఏర్పాటు చేసి పోలీస్ కుటుంబాల సంక్షేమర్థం వాడుకునే విధంగా త్వరగా చర్యలు చేపట్టాలి అన్నారు ఈ విషయం గురించి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్కి వినతి పత్రం ఇవ్వటం జరిగింది ఎస్పీ సానుకూలంగా స్పందించారుఅన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును మేడిగడ్డ వద్ద కాకుండా తుమ్మడి హాట్టి వద్ద నిర్మిస్తే బాగుండేది మేడిగడ్డ వద్ద కట్టడం వలన సాంకేతిక లోపం ఏర్పడినది అన్నారు కాలేశ్వరం ప్రాజెక్టును తుమ్మడి హాట్టి వద్ద నిర్మించడానికి వీలున్న కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం నిరక్ష్యంల్ల తప్పిదాల వలన మేడిగడ్డ వద్ద నిర్మించినది నేషనల్ డ్యాం అథారిటీ సేఫ్ కూడా బ్యారేజ్ ని మేడిగడ్డ వద్ద కాకుండా తుమ్మడి హాట్టి వద్ద నిర్మిస్తే బాగుండేది అని చెప్పింది అన్నారు ప్రస్తుత ప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేస్తున్నా గత ప్రభుత్వం తుమ్మడి హాట్టి వద్ద కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మించకుండా మేడిగడ్డ వద్ద నిర్మించడం వల్ల అనేక తప్పిదాలు జరిగినవి ప్రస్తుత ప్రభుత్వం వెంటనే తుమ్మడి హాట్టి వద్ద ఆలస్యం చేయకుండా బ్యారేజ్ నిర్మాణాలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాను కేవలం 10,000 కోట్ల రూపాయలతోని తుమ్మడి హాట్టి వద్ద బ్యారేజీ నిర్మాణం చేసుకొని నీటిని ఎల్లంపల్లి ప్రాజెక్టు వరకు తీసుకొని రావచ్చు అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కొత్త మొహం బండ శంకర్ పొలాస నందయ్య రాజేందర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటి పరిస్థితి విజయలక్ష్మి ృ దేవేందర్ రెడ్డి పిప్పరి అనిత దుర్గయ్య రాధా కిషన్ గాజుల రాజేందర్ మన్సూర్ స్వామి రెడ్డి రాజేష్ తదితరులు పాల్గొన్నారు .



## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

### ప్రజావాణి ఫిర్యాదులు 29 జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త :** ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు.సోమవారం కలెక్టరెట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్, ఆర్డీఓలతో తో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 29 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. ఎస్.లత, జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల ఆర్డీఓలు మధు సుధన్, శ్రీనివాస్, జివాకర్ రెడ్డి, వివిధ జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వారం రోజుల్లో మేడారం వస్తా..సీఎం రేవంత్ రెడ్డి

### మేడారం ఆలయ అభివృద్ధిపై సీఎం సమీక్ష.
### ఈ వారంలో మేడారంకు వచ్చి క్షేత్రస్థాయి పరిశీలన చేస్తానన్న సీఎం.
### మేడారం ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ ను సీఎంకు వివరించిన అధికారులు.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,

మేడారం మహా జాతర నిర్వహణ పనుల పై సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించారు. జాతర నిర్వహణ సమయం సమీపిస్తున్న కొద్ది మేడారం జాతర అభివృద్ధి పనులపై సంబంధిత శాఖ అధికారులతో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రి సీతక్క గత కొద్ది రోజులుగా మేడారం మాస్టర్ ప్లాన్, మేడారం జాతరలో శాశ్వత నిర్మాణాలు, భక్తులకు కల్పించే సౌకర్యాలపై రాష్ట్రస్థాయిలో, జిల్లా స్థాయిలో సమావేశ నిర్వహిస్తూన్నారు. దేశం మొత్తం గర్వించేలా మేడారం జాతర నిర్వహించాలని ఇప్పటికే పలుమార్లు మంత్రి సీతక్క అనేక వేదికలపై మేడారం జాతర ప్రాముఖ్యతను చాటి చెప్పిన విషయం పాఠకులకు విధితమే. ఈ క్రమంలో సోమవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో మేడారం ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ ను అధికారులు సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు.మేడారం మహా జాతర నాటికి భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఆలయాన్ని అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు.మేడారం అభివృద్ధికి సంబంధించి పలు నమూనాలను ఈ సందర్భంగా సీఎం పరిశీలించారు. గిరిజన సాంప్రదాయాలను గౌరవిస్తూ, ఆలయ పూజారుల సలహాలు సూచనలతోనే ఆలయ ప్రాంగణాన్ని అభివృద్ధి



పరచాలన్నారు.మేడారంలో అభివృద్ధి పనులు 100 రోజుల్లో పూర్తయ్యేలా ప్రణాళికలు రూపొం దించాలని అధికారులను ఆదేశించారు. సహజత్వం ఉట్టిపడేలా పూర్తిగా సహజసిద్ధమైన రాతి కట్టడాలతో ఆలయ నిర్మాణాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచిం చారు. భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఎంట్రీ, ఎగ్జిట్, పార్కింగ్ వసతులు ఉండాలన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని జంపన్న వాగులో నీరు నిలిచేలా ప్రాంతాలవారీగా చెక్ డ్యామ్ల నిర్మాణాలకు ప్రణాళికలు రూపొం దించాలని అధికారులను ఆదేశించారు. ఈ వారంలో మేడారంకు వచ్చి క్షేత్రస్థాయి పరిశీలన చేస్తానన్నారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు సూచించారు. మేడారం అభివృద్ధికి సంబంధించి స్థానిక సాంప్రదాయాలను గౌరవించడంతో పాటు, స్థానిక నిపుణులు, పూజారుల అభిప్రాయాలు పరి గణనలోకి తీసుకోవాలని మరో మారు సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### వరద ఉధృతికి

# నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు

### ఎండుతున్న పంట పొలాలు!! జనరేటర్ ద్వారా నీటి పారకాలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:రైతులకు కష్టాలు తప్పడం లేదు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఉధృతంగా ప్రవహించిన మానేరు వాగు రైతులకు కష్టాలు మిగిల్చింది. వరద ఉధృతికి గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట పంట పొలాల్లో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. బోరు బావుల్లో పుష్కలంగా నీరు ఉండి విద్యుత్ సరఫరా లేకపోవడం పొట్టకు వచ్చిన పంటలు కళ్ళు ఎదుట ఎండుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పది రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు నర్మాల ఎగువ మానేరు ఉప్పొంగి ప్రవహించి తద్వారా భారీగా వచ్చిన వరద నీటితో గ్రామంలోని వ్యవసాయ పొలాల వద్ద విద్యుత్ స్తంభాలు, లైన్లో కొట్టుకపోయాయి. అప్పటినుండి నేటి వరకు విద్యుత్ పునరుద్ధరణ జరగకపోవడంతో పొలాలకు నీరు అందించడానికి రైతులు నానా కష్టాలు పడుతున్నారు. పొట్టకు వచ్చిన వరి పంటకు నీళ్లు లేకపోవడంతో గ్రామంలోని పంగిల్ల శివారు ప్రాంతంలో దాదాపు 60 ఎకరాలు, రామానుజపురం రెవెన్యూ శివారులో దాదాపు 60 నుండి 70 ఎకరాలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో నెల రోజుల్లో పంట చేతికి వచ్చే సమయానికి నీళ్లు లేక, ఎండలు మండుతుండడం తో పంటలు ఎండుతున్నాయని గ్రామానికి చెందిన రాచర్ల భూపతి తో పాటు పలు రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతులు దిగాలు చెందుతున్నారు. ఎండుతున్న వరి పంటకు జనరేటర్ సహాయంతో నీరు అందిస్తున్నారు. ఎకరం వరి పంటకు నీరు అందించడానికి ఒక రోజుకు జనరేటర్ కిరాయి, డీజిల్ ఖర్చు రూ. వెయ్యి నుండి రెండు వేలు వరకు ఖర్చవుతుందని రైతులు ఆవేద వ్యక్తం చేస్తున్నారు. నెల రోజులపాటు పంటకు నీళ్ళు అందించాల్సి ఉంటుందని, ఇలా అయితే పంటకు పెట్టిన లగోడి కూడా రాక, అప్పుల పాలై ఆర్థికంగా నష్టపోతామని కన్నీటి పర్వతమయ్యారు. అధికారులు తక్షణం స్పందించి కరెంటు మరమ్మతు పనులు చేపట్టి, కరెంటు అందించి ఎండుతున్న పంట పొలాలను కాపాడాలని ప్రాంత రైతులు కోరుతున్నారు.



# గంజాయి స్వాధీనం

**ఐనవోలు,ప్రభాతవార్త :** నిషేధిత గంజాయి సరఫరా చే స్తున్న ఒక నిందితుడిని అరెస్టు చేసి రూ.107,18,500ల విలు వ చేసే 214.370 కిలోల గంజాయి స్వాధీన పరుచుకున్నట్లు మామునూరు ఏసిపి ఎన్.వెం కటేష్ సోమవారం ఐనవోలుపోలీస్ స్టేషన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివ రాలు వెల్లడించారు. మహా రాష్ట్ర రాష్ట్రం,బుల్దాన జిల్లా,కుర్వా గ్రామానికి చెందిన శివ సింగ్,డొంగర్ సింగ్ గోటి అనే వ్యక్తి ఖ మ్మం వైపు నుండి వరంగల్ వై పు లీ బీ19 తిశ్రీ 7887 నెంబ ర్ గల కారులో వస్తుండగా ఆ దివారం 12 గంటలకు ఎస్సై ప



స్తం శ్రీనివాస్,సిబ్బందితో కలిసి షేర్ ఈ పంజాబీ దాబా సమీ పంలో చింతకుంట క్రాస్ రోడ్ పంతిని గ్రామం హైవే రోడ్డుపై వాహనాల తనిఖీ చేస్తుండగా కారు నడుపుతున్న వ్యక్తి పోలీసులను చూసి తన కారును వె నుకకు తిప్పుకొని వెళ్లడానికి ప్రయత్నిస్తుండగా పోలీసులు గ్రహించి అనుమానంతో కారు ఆపి చూడగా కారు డిక్కీలో బ్లా క లర్ లో ప్యాక్ చేసి బ్రౌన్ కలర్ టేపు చుట్టి ప్యాకెట్స్ ఉం డగా వెంటనే సదర్ వ్యక్తి అట్టి ప్యాకె ట్స్ గంజాయి అని తెలిపాడు.ఈ మేరకు ఇద్దరు పం చులు పంచాయతీ కార్యదర్శుల సమక్షంలో పంచనామా ని ర్వహించి నిందితుడిని అదుపు లోకి తీసుకొని తన వద్ద గల 2 14.370 కిలోల గంజాయి, మూడు సెల్ ఫోన్లు,హోండా సిటీ కారు ను స్వాధీన పరుచుకొని నిందితుడిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచి నట్లు తెలిపారు.ఈ కేసులో ప్రతిభ కనబరిచిన ఐనవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్,సిబ్బంది ని సిపి అభినందించారు.సమా వేశంలో పర్వతగిరి సీఐ బి.రాజ గోపాల్, ఎస్సై పస్తం శ్రీనివాస్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# కొత్త సంఘాల ఏర్పాటుపై దృష్టి సారించాలి

## -జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి యం. రఘువరణ్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

గ్రామీణ పేదరిక నిర్మూలన ద్వారా ఇంకా సంఘాలలో చేరని మహిళలను గుర్తించి వారిని సంఘాలల్లో చేర్పించాల్సిన బాధ్యత ప్రతి సెర్ప్ సిబ్బంది పైన, మండల సమాఖ్య, గ్రామ సమాఖ్య ల పైన ఉన్నదని,సెర్ప్ నిర్దేశించిన లక్ష్యాన్ని ప్రతి ఒక్కరు పూర్తి చేయాల్సిందేనని జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి యం. రఘువరణ్ అన్నారు.ఈరోజు జిల్లా కేంద్రం లో జగిత్యాల జిల్లా సమాఖ్య సమావేశ మందిరంలో మొదటి సమావేశం జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశం లో డి. ఆర్. డి. ఓ. మాట్లాడుతు గ్రామాల్లో మహిళా సంఘాలలో లేని వారిని గుర్తించి ప్రతి గ్రామ సంఘం 4 రకాల సంఘాలు చేయాలనీ అందులో 18 నుండి 59 యేండ్ల లోపు ఉన్న వారిని సాధారణ సంఘాలుగా, 60సంవత్సరాలు ఆ పైన ఉన్న వారిని వయోజన సంఘాలుగా, అలాగే దివ్యంగులను గుర్తించి దివ్యంగా సంఘాలలో తప్పనిసరిగా చేర్పించి సంబందిత బ్యాంక్ లల్లో ఖాతాలు తీయించి ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలనీ అన్నారు. సెర్ప్ ఎపిడీ ఎస్. సునీత మాట్లాడుతు మహిళలు తమ పొదుపులతో, బ్యాంక్ రుణాలతో ఆదాయభివృద్ధి యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలని, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలను వేగవంతం చేయాలనీ, ప్రభుత్వం ద్వారా మహిళా సంఘాలకు డ్రెస్స్ కోడ్ చీరలు వస్తున్నాయని అన్నారు.బ్యాంక్ లింకేజి, స్త్రీనిధి కార్యక్రమాలు,మార్కెటింగ్ కొనుగోలు కేంద్రాలు, పింఛన్ల పంపిణి,వ్యవసాయ, వ్యవసాయేతర కార్యక్రమాలు, యూనిట్ల ఏర్పాటు, డిజిటల్ పద్ధతుల ద్వారా మహిళా సంఘాల సభ్యులు పొదుపు లు, అప్పుల చెల్లింపులు, బ్యాంక్ లు అందుబాటులో లేని చోట బి. సి. పాయింట్ ల ఏర్పాటు, మండల, గ్రామ సమాఖ్య ల పుస్తకాల నిర్వహణ, సమావేశాల నిర్వహణ, అంతర్గత అడిట్ నిర్వహణ, జిల్లా సమాఖ్య కార్యక్రమాలు తదితర అంశాలపై చర్చించడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో ముఖ్య మంత్రి చే ఉత్తమ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు గా రాష్ట్ర అవార్డు పొందిన మల్యాల మండలం కి చెందిన అంజలి ని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.జిల్లా డి. పి. యం. లు రమేష్, నారాయణ, నాగేశ్వర్ రావు, శ్రీనిధి ఆర్. యం.రాం నారాయణ, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సరోజన, కార్యదర్శి అమని, జిల్లా ఎపియం లు వి. గంగాధర్, కే. చక్రవర్తి, ఆర్. త్రివేణి,యం. ఏ. హుస్సేన్,డి. యం. జీ లు యం. దాస్,కే. దేవయ్య,సంతోష్, జిల్లా సమాఖ్య అసిస్టెంట్ భాగ్య,కిరణ్, 18 మండలాల మండల సమాఖ్య అధ్యక్షురాళ్లు తదితరులు హాజరయ్యారు.ఇట్టి సమావేశం లోపాల్గొన్న జిల్లా విద్యాధికారి రాము,టాస్ జిల్లా అధికారి ప్రతాప్ రావు,స్కూల్ యూనిఫాం ఇంచార్జి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎఎస్పిని కలిసిన రాజన్న ఆలయ ఈఓ



వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఈఓ రమాదేవి వేములవాడ ఎఎస్పీ శేషాద్రిని రెడ్డిని సోమవారం మర్యాదూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎఎస్పీకి స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదం అంద ్జేశారు. ఆలయ అభివృద్ధి పనులపై చర్చించి, ఇరు విభాగాల సమన్వయంతో దేవస్థానాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లే విషయంలో సంప్రదింపులు జరిపారు.

## తెరుచుకున్న రాజన్న ఆలయం

వేములవాడ, ప్రభాతవార్త.

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం సంపూర్ణ చంద్రగ్రహణం అనంతరం సోమవారం ఉదయం ఆలయాన్ని అర్చకులు తెరిచారు. ఉదయం 3:45 నిమిషాల నుంచి ఆరు గంటల వరకు ఆలయ సంప్రోక్షణ పుణ్యవచనం, ప్రాతఃకాల పూజలు చేసి ఆలయాన్ని తెరిచారు. ఉదయం 6గంటల తరువాత భక్తులకు స్వామివారి దర్శనాన్ని కల్పించారు.

## ఆంజనేయ స్వామి సన్నిధిలో భక్తుల ప్రత్యేక పూజలు



ఎండపల్లి, ప్రభాతవార్త:

ఆంజనేయ స్వామి సన్నిధిలో ఉదయాన్నే భక్తుల ప్రత్యేక పూజలు, భక్తుల కోలాహలంతో ఆలయం కిటకిటలాడింది నిన్నటి రోజున చంద్రగ్రహణం సందర్భంగా మూసివేసిన దేవాలయాలు తిరిగి దేవాలయాలు సోమవారం తెచ్చుకొని ఆంజనేయ స్వామి ఆలయాన్ని సంప్రోక్షణ స్వామి వారికి అభిషేకం చేశారు. అలాగే ఉండేడ గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రశాంత్ శాస్త్రి ఆధ్వర్యంలో భక్తుల ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులు కోలాహలం తో ఉత్సాహంగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్.భక్తులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎస్పి కెనాల్ పడి శవమై తేలిన శ్రీకర్ రెడ్డి

### -విషాదంలో మెటుపల్లి మాజీ జెడ్పిటిసి కుటుంబం

మెట్ పల్లి,ప్రభాతవార్త:





వినాయక చవితి సంధర్భంగా పూజలు నిర్వహించి,ఎస్ఆర్ఎస్పి కెనాల్లో గల్లంతైన కాటిపెల్లి శ్రీకర్ రెడ్డి(28)అనే యువకుడు 12 రోజులకు సోమవారం తాటిపల్లి వద్ద కెనాల్ లో శవమై తేలడంతో మెటుపల్లి మాజీ జెడ్పిటిసి కాటిపెల్లి రాధశ్రీనివాస్ రెడ్డి కుటుంబం విషాదంలో మునిగిపోయారు.వివరాల్లోకి వెళితే.. గత నెల 27న వినాయక చవితి సంధర్భంగా కాటిపెల్లి రాధ శ్రీనివాస్ రెడ్డి ల పెద్ద కుమారుడు శ్రీకర్ రెడ్డి ట్రాక్టర్ లో వినాయక విగ్రహాన్ని తీసుక వచ్చి,వారి పౌల్ట్రీ ఫామ్ లో ఏర్పాటు చేసి,పూజలు సైతం నిర్వహించారు.తదనంతరం అదే ట్రాక్టర్లో మరి కొంత సామగ్రి తేవడానికి మిట్టపెల్లి రాజు,ఇల్లెందుల రమణ అనే మిత్రులతో కలిసి ట్రాక్టర్ లో వెళుతుండగా..ట్రాక్టర్ అదుపుతప్పి కెనాల్లో పడిపోయింది.రాజు,రమణ లు ప్రమాదం నుంచి బయట పడగా.. ట్రాక్టర్ ను సైతం కెనాల్ నుండి క్రేన్ సహాయంతో బయటకు తీసి,శ్రీకర్ రెడ్డి ఆచూకి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.తన భర్త ప్రాణంతో వస్తాడేమో అని మృతుని భార్య రాణి కంటికి నిద్దుర లేకుండ వేచి చూస్తే.. చివరకు శవమై ఆచూకీ లభించడంతో.. కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయారు. మృతుని ఇద్దరు చిన్న పిల్లలు రోధిస్తున్న కుటుంబసభ్యులను బిక్కు బిక్కుమంటూ చూస్తుండటం తో..స్థానికుల హృదయాలను కలచివేసింది. శ్రీకర్ రెడ్డి ప్రాణంతో వస్తాడనుకుంటే..విగత జీవిగా రావడం పట్ల తల్లిదండ్రులు రాధ శ్రీనివాస్ రెడ్డి,భార్య రాణిలు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండల పరిధిలో ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి, డ్రాఫ్ట్ ఓటర్ జాబితా, డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలపై సోమవారం రోజున ఎంపీడీవో యు నరేష్కుమార్ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలోఅన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సమా వేశానికి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రభాతవార్త, పెగడపల్లి:



బైక్ అదుపు తప్పి రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బుగ్గారం మండలానికి చెందిన జక్క ఆనంద్ (25) తన అత్తగారి గ్రామమైన పెగడపల్లి మండలం బత్కేపల్లి గ్రామానికి ఉదయం మోటార్ సైకిల్పై వస్తుండగా మార్గ మధ్యలో లింగాపూర్ గ్రామ శివారులో ఎల్లమ్మ ఆలయం వద్దకు రాగానే ఆనంద్ నడుపుతున్న మోటార్ సైకిల్ అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభానికి ఢీ కొట్టి అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. మృతుని తండ్రి జక్క వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## అనారోగ్యం ఇతర కారణాలతో వృద్ధుల ఆత్మహత్య

గొల్లపల్లి, ప్రభాతవార్త :

అనారోగ్యంతో,ఇతర కారణాలతో వృద్ధులు ఆత్మహత్య చేసుకున్న ఘటన గొల్లపల్లి మండలంలోని శంకర్రావుపేట, మల్లన్న పేట గ్రామాలలో చోటుచేసుకుంది. ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం శంకర్రావుపేట గ్రామానికి చెందిన గోలి రాజేందర్ (64) బార్య గత ఎనిమిది సంవత్సరాల క్రితం మృతి చెందగా బార్య మరణాన్ని తట్టుకోలేక మానసికంగా కృంగిపోయాడు. జీవితంపై విరక్తి చెంది ఆదివారం రోజు రాత్రి రాజేందర్ తన ఇంటిలో గడ్డి మందు త్రాగగ గమనించిన కుటుంబ సభ్యులు జగిత్యాలలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు.మల్లన్న పేట గ్రామానికి చెందిన ఉప్పు మల్లవ్వ (80) గత 6 సంవత్సరాలుగా కడుపు లో మంటతో బాధపడుతుంది చికిత్స చేయించుకున్న తగ్గకపోవడంతో తీవ్రమైన కడుపు మంట తట్టుకోలేక సోమవారం ఉదయం గ్రామ శివారులోని వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది .వారి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

## అభివృద్ధి పనుల పరిశీలన

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ బీమేశ్వర ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఈఓ ఎల్.రమాదేవి సోమవారం పరిశీలించారు. బీమేశ్వర సదన్కు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆలయ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు ఉద్యోగులు అందరూ సహకరించాలని ఆమె సూచించారు. ఈ తనిఖీలో వారి వెంట ఆలయ ఈఈ రాజేష్, డిఈ రఘునందన్, పర్యవేక్షకులు శ్రీకాంత్చార్యులు, ఇతర ఆలయ సిబ్బంది ఉన్నారు.

## దాడి చేసిన కేసులో నిందితుడికి ఒక సంవత్సరం జైలు శిక్ష,1000 రూపాయల జరిమానా

బుగ్గారం ప్రభాతవార్త:

8 బుగ్గారం పోలీస్ స్టేషన్ పరిధిలోని యశ్వంతరావు పేటకు చెందిన నక్క పరమేశ్వర్ అనే వ్యక్తి మేస్త్రి పని చేస్తూ జీవనం సాగిస్తుంన్నాడు. అదే గ్రామానికి చెందిన గజ్జల నరేష్ వయస్సు 44 సంవత్సరాలు అనే వ్యక్తి తన ఇంటి నిర్మాణం స్లాబ్ గురించి పరమేశ్వర్ తో 20,000/ రూపాయలు కు ఒప్పందం చేసుకొని అట్టి స్లాబ్ నిర్మాణ పూర్తి చేయడం కొరకు ఒప్పందం జరిగింది. స్లాబ్ నిర్మాణం పూర్తయిన తర్వాత కూడా నరేష్ డబ్బులు ఇవ్వకపోగా డబ్బులు అడిగినందుకు పరమేశ్వర్ పై తేదీ 1708 2021 రోజున ఇటుక రాయితో తల పై కొట్టడం జరిగింది. ఇట్టి విషయం గురించి పరమేశ్వర్ బుగ్గారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై ఉపేంద్ర చారి కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి నిందితుడు అయిన నరేష్ ని అరెస్ట్ చేసి కోర్టు హాజరు పరచడం జరిగింది. సాక్షులను విచారించిన గౌరవ న్యాయమూర్తి యేగి జానకి, హనేబుల్ జుడికల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ధర్మపురి గారు ఈరోజు నిందితుడికి ఒక సంవత్సరం జైలు శిక్ష మరియు 1000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

# ఉత్తమ పిఎస్ హెచ్ఎం అవార్డు అందుకున్న నూనావత్ రాజు

### ఈ అవార్డు పాఠశాలకే అంకితం...

**కోరుట్ల, ప్రభాతవార్త :** కోరుట్ల మండల ప్రైమరీ స్కూల్స్ లో (యస్.ఆర్.యస్.పి క్యాంప్) గడి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూనావత్ రాజు ఉత్తమ పిఎస్ హెచ్ఎం అవార్డును మండల విద్యాధికారి నరేశం, ఎంపిడిఓ, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్ ల చేతుల మీదుగా సోమవారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల సంపూర్ణ సహకారంతో, సమిష్టి గా (ఎస్.ఆర్.ఎస్.పి.క్యాంప్) గడి కోరుట్ల ప్రాథమిక పాఠశాల అభివృద్ధే ధ్యేయంగా పని చేయడం, నిరంతరం విద్యార్థుల సర్వాంగీణ వికాసానికి అహర్నిశలు కృషి చేయడం, విద్యార్థుల నమోదును 250 దాటించినందులకు గాను, జిల్లాలోనే ప్రాథమిక పాఠశాల విద్యార్థుల సంఖ్య మొదటి స్థానంలో ఉంచడం, నాకు కోరుట్ల మండల ఉత్తమ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అవార్డు కు ఎంపిక కావడం, అవార్డును అందుకోవడం లో పాఠశాలలో గల అందరి సమిష్టి కృషి దాగివున్నదని అన్నారు. ఈ నేపథ్యంలో ఈ అవార్డు ను పాఠశాలకు ఉపాధ్యాయులకు ప్రత్యక్షంగా పరోక్షంగా పాఠశాల అభివృద్ధి కి అన్ని రకాలుగా సహకరించి వారందరికీ ఈ పురస్కారాన్ని అంకితం చేస్తున్నానన్నారు. ఈ అవార్డును



అందుకోవడం ద్వారా వ్యక్తిగతంగా మరింత బాధ్యత ను, పారదర్శకతను పెంచినదని అన్నారు. ఈ అవార్డు అందుకోవడం ఎంతో అనుభూతి ని కలిగించినదని అన్నారు. ఈ అవార్డు ప్రధానోపాధ్యాయులు గా నాకు వచ్చినప్పటికినీ పాఠశాల బృందం సమిష్టి కృష్ణి తో వచ్చినదని అందుకని ఇది పాఠశాలకే అవార్డు వచ్చినట్లుగా భావిస్తున్నానని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు అన్నారు. ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారి గంగుల నరేశం,ఎంపిడిఓ రామకృష్ణ,మున్సిపల్ కమిషనర్ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.




## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



**భీమారం, ప్రభాతవార్త :** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో భాగంగా మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రదావోత్సవ కార్యక్రమం భీమారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో స్థానిక మండల విద్యాధికారి వై. మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. స్థానిక స్కూల్ కాంప్లెక్ ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, మండలం లోని ఉన్నత పాఠశాలల ప్రధానోపోధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు హాజరై మాట్లాడుతూతమ విద్యా బోధనలో చక్కటి ప్రతిభ కనబరుస్తూ విద్యార్థుల, పాఠశాలల సమప్రాభివృద్ధికి విశిష్ట సేవలిందించిన 7 గురు ఎస్జిటి , 1 పిఎస్ హెచ్ఎం, 9 మంది స్కూల్ అసిస్టెంట్లు, ముగ్గురు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మొత్తం 20 మందిని మెమెంటో, శాలువాతో పాటు ప్రశంసా పత్రాన్ని అందించి అభినందించారు.

## సన్న బియ్యం పంపిణీ పట్ల సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణంలోని 17 వార్డు గంగంపేట్ లో రేషన్ షాప్ ముందు ప్రభుత్వం ప్రజలకు సన్నబియ్యాన్ని ఇస్తున్నందుకు కృతజ్ఞతగా రాష్ట్ర ముఖ్యమంత్రికి , మంత్రులకు, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు, జువ్వాడి కృష్ణారావుల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వార్డ్ ఇంచార్జ్ సోగ్రాభి మాట్లాడుతూ గత 10 సంవత్సరాల కాలం తెరాస ప్రభుత్వం పాలనలో రాష్ట్రంలో ఒక్క రేషన్ కార్డ్ ఇచ్చిన దాఖలాలు లేవని, పెండ్లి అయి పిల్లలు 9సంవత్సరాల వయసు వచ్చిన గాని రేషన్ కార్డులో పేరు లేదన్నారు. కొత్తరేషన్ కార్డ్ లేక ప్రభుత్వ పథకాలకు దూరంగా ఉండి ప్రజలు బాధపడ్డారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డ 6 నెలల్లో అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డ్ ఇవ్వడం సంతోషకరమని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రతి పేదవాడికి సన్నబియ్యం అని ఒక్కరికి 6 కిలాల చొప్పున సన్నబియ్యం పంచుతున్న ఘనత తెలంగాణ కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు అక్బర్, నరేష్, అబు శాన్, సోనీ, వాజీద్, సురేష్, సమిద్, రాజేందర్, , గయాస్, ధర్మరాజ్, కైసర్, షహీద్,రాములు, పసి , షేకిల్ రెహమాన్, శంకర్ ,చాంద్, షకిల్ తదితరులు పాల్గొన్నారు.

## 16 వార్డ్ లో నీటి సమస్య తీర్చాలని వినతి



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** కోరుట్ల మున్సిపాలిటీ 16వ వార్డులో తాగునీటి సమస్య తీవ్రంగా పెరుగుతుందని, బోర్లు ఎండిపోవడంతో ప్రజలు పూర్తిగా మున్సిపల్ నీటి సరఫరాపైనే ఆధారపడ్డారని అవార్డు నీటి సమస్య తొలగించాలంటూ మున్సిపల్ కమిషనర్ రవీందర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక రోజు నీరు వస్తూ మరొక రోజు రాకపోవడం, వస్తున్న నీరు తక్కువ ప్రెషర్‌లో రావడం వలన మహిళలు చిన్నపిల్లలు వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వార్డ్ లో ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్య తీర్చాలని సమాజ్‌వాది పార్టీ తెలంగాణ స్టేట్ సెక్రటరీ, యునైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ ముజాహిద్ కోరారు. ట్యాంకర్ ద్వారా నీటిని అందించాలని మళ్ళీ నీటి సమస్య తలెత్తకుండా చూడాలని వార్డువాసులతో కలిసి మున్సిపల్ కమిషనర్ జి. రవీందర్ కు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. సమస్యకు తక్షణమే పరిష్కారం చేస్తానని మున్సిపల్ కమిషనర్ హామీ ఇచ్చారన్నారు.

## స్కాలర్ షిప్ బకాయిలు విడుదల చేయాలంటూ విద్యార్థులతో ర్యాలీ

కోరుట్ల, ప్రభాతవార్త :



గత మూడు సంవత్సరాల పెండింగ్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని కోరుట్ల పట్టణంలోని శాతవాహన యూనివర్సిటీ ప్రైవేట్ డిగ్రీ కళాశాల జగిత్యాల జిల్లా అధ్యకుడు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్మెంట్ విడుదలకు చేయకపోవడం అన్యాయమని అన్నారు. గవర్నమెంట్ ఫీజులు ఇవ్వకుండా విద్యార్థులు ఫీజులు కట్టకుండా కళాశాలలు ఏ విధంగా నడుపుతారని ప్రశ్నించారు. సంవత్సరం నుండి విద్యార్థులు అందరూ పోస్ట్ కార్డు ద్వారా ముఖ్యమంత్రి స్కాలర్షిప్ ల గురించి ఉత్తరాలు రాయడం జరిగిందని, సచివాలయం కు వెళ్లి కూడా ఎన్నోసార్లు యాజమాన్యాలు, విద్యార్థులు వెళ్లి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్రధానోత్సవం



**మేడిపల్లి, ప్రభాతవార్త** డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం జరిగే ఉపాధ్యాయ దినోత్సవ వేడకల సందర్భంగా 2025 కి గాను మేడిపల్లి మండలస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు మండల విద్యాధికారి ఆకుల లక్ష్మీనర్సయ్య, మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి, ఎంపీడీఓ ఆర్.పద్మావతి, ఎమ్మార్వో మునిందర్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా మేడిపల్లి మండలం లోని రైతు వేదిక లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీస్ కొండా పూర్, వల్లంపల్లి విద్యార్థులు చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మండలస్థాయిలో మొత్తం 18 మంది ఉపాధ్యాయులను ఎంపిక చేయగా, కాలంతోపాటు ఉపాధ్యాయుడు తన మెదడుకు పని కల్పించి విద్యార్థు లను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిద పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు, మేడిపల్లి స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం హామీ కల్వకోట స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం త్రిలోచన రెడ్డి, వివిధ ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కోరుట్ల పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో రక్తపింజర పాము కలకలం

**కోరుట్ల, ప్రభాతవార్త :** కోరుట్ల పట్టణ శివారు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో గల వృద్ధాశ్రమం సమీపంలో పొలం గట్టుపై భారీ సైజు పామును రైతులు గుర్తించారు. ఈ మేరకు ఆ పామును రక్తపింజరుగా అంచనా వేసి, ఈ పాము అత్యంత ప్రమాదకరమని భావించి రైతులు చాకచక్యంగా చంపేశారు. వాన కాలం దృష్ట్యా పాములు ఎక్కువగా పంట పొలాలకు వస్తుంటాయని రైతులు అప్రమత్తంగా ఉండాలని పలువురు సూచించారు.



## శ్రీ దుర్గా నవరాత్రుల కరపత్రం ఆవిష్కరణ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానం ప్రాంతంలో గల శ్రీ దుర్గా దేవాలయ దేవి శరన్నవరాత్రోత్సవాల కరపత్రం, వాల్ పోస్టర్ లను లలిత హాస్పిటల్ వైద్యులు బిల్వ హర్ష, అల్వా అమరనాత్, మాజీ కౌన్సిలర్ పెండెం గణేష్, ఆలయ ప్రదాన అర్చకులు పాలెపు రామకృష్ణ శర్మలు స్థానిక దేవాలయ ఆవరణలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయంలో దేవి శరన్నవరాత్రోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని, ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆలయ నిర్వహాణ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# కాళేశ్వరం నిర్మాణంతో రాష్ట్రం అప్పుల పాలు

**-మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో రాష్ట్ర అప్పుల పాలు అయిందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇందిరా భవన్ లో మాజీ మంత్రి వర్యులు జీవన్ రెడ్డి సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో న్యూ బస్టాండ్ నుండి ఓల్డ్ బస్టాండ్ వరకు రద్దీ ఎక్కువ ఉండడం వలన ఈ మధ్యలో ఒక్క పెట్రోల్ బంక్ కూడా లేదు మరియు ప్రజల రద్దీ రోజురోజుకి పెరిగిపోతుంది పేర్కొన్నారు.కాబట్టి పట్టణ పోలీస్ స్టేషన్ ముందు ఉన్నటువంటి పోలీస్ క్వార్టర్స్ యందు గతంలో జిల్లా పోలీస్ అధికారులు పెట్రోల్ బంక్ ఏర్పాటు గురించి చర్యలు తీసుకున్నారు అని తెలిసినది అన్నారు.. 2023 సంవత్సరంలోనే అట్టి స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు గురించి టెండర్లు పిలిచినప్పటికీ ఏ విధమైన నిర్ణయం తీసుకోకపోవడంతో అట్టి నిర్ణయం అలానే నిలిచిపోయింది అన్నారు.ఓల్డ్ బస్టాండ్ సమీపంలోని పోలీస్ క్వార్టర్స్ యందు రోడ్డు వైపు పెట్రోల్ డీజిల్ పంపు ఏర్పాటు చేసి పోలీస్ కుటుంబాల సంక్షేమర్థం వాడుకునే విధంగా త్వరగా చర్యలు చేపట్టాలి అన్నారు ఈ విషయం గురించి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌కి వినతి పత్రం ఇవ్వటం జరిగింది ఎస్పీ సానుకూలంగా స్పందించారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు ను మేడిగడ్డ వద్ద కాకుండా తుమ్మిడి హట్టి వద్ద నిర్మిస్తే బాగుండేది మేడిగడ్డ వద్ద కట్టడం వలన సాంకేతిక లోపం ఏర్పడినది అన్నారు కాళేశ్వరం ప్రాజెక్టును తుమ్మిడి హట్టి వద్ద నిర్మించడానికి వీలున్న కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం నిరక్ష్యంల్ల తప్పిదాల వలన మేడిగడ్డ వద్ద నిర్మించినది నేషనల్ డ్యాం అథారిటీ సేఫ్ కూడా బ్యారేజ్ ని మేడిగడ్డ వద్ద కాకుండా తుమ్మిడి హట్టి వద్ద నిర్మిస్తే బాగుండేది అని చెప్పింది అన్నారు ప్రస్తుత ప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేస్తున్నా గత ప్రభుత్వం తుమ్మిడి హట్టి వద్ద కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించకుండా మేడిగడ్డ వద్ద నిర్మించడం వల్ల అనేక తప్పిదాలు జరిగినవి ప్రస్తుత ప్రభుత్వం వెంటనే తుమ్మిడి హట్టి వద్ద ఆలస్యం చేయకుండా బ్యారేజ్ నిర్మాణాలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాను కేవలం 10,000 కోట్ల రూపాయలతోని తుమ్మిడి హట్టి వద్ద బ్యారేజీ నిర్మాణం చేసుకొని నీటిని ఎల్లంపల్లి ప్రాజెక్టు వరకు తీసుకొని రావచ్చు అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కొత్త మొహం బండ శంకర్ పొలాస నందయ్య రాజేందర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటి పరిస్థితి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి పిప్పరి అనిత దుర్గయ్య రాధా కిషన్ గాజుల రాజేందర్ మన్సూర్ స్వామి రెడ్డి రాజేష్ తదితరులు పాల్గొన్నారు .

## బతుకమ్మ కుంటకు పడిన గండిని శాశ్వత పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటాం

**-ఫారెస్ట్ రెంజర్ పద్మారావ్**

**సారంగాపూర్ ప్రభాత వార్త :**



బతుకమ్మ కుంట కు వరద నష్టానికి పడిన గండిని శాశ్వత పరిష్కరించే దిశగా చర్యలు చెపడుతామని ఫారెస్ట్ రెంజర్ పద్మారావు పేర్కొన్నారు మండల కేంద్రం శివారులోని ఆటని ప్రాంతంలోని బతుకమ్మ కుంటను రేంజర్ పద్మారావు సోమవారం పరిశీలించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కుంటలోకి భారీగా వరద నీరు రావడంతో కుంటకు గండిపడి నీరంత బయటకు వెళ్లిపోతుంది. ఆదివారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి అటువి ప్రాంతంలోని బతుకమ్మ కంటకు పడిన గండిని పరిశీలించి వివరాలు తెల్సుకున్నారు. సమస్యను పరిష్కరించాలని మంత్రి అడూర్ల లక్ష్మణ్ కుమార్ కు, జిల్లా కలెక్టర్లకు లేఖలు రాశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం ఆటవిశాఖ రేంజర్ పద్మారావు కుంటను పరిశీలించి వివరాలు తెల్చుకున్నారు.ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి కుంట మరమ్మత్తులకు సూచనలు సలహాలు తీసుకోవాలని ప్రజాప్రతినిధులు కు తెలిపారు ప్రస్తుతం తాత్కాళికంగా నీరు బయటకు వెళ్లకుండా నాయకులు, రైతులు మట్టి వేసి మరమ్మత్తులు చేశారు. శాశ్వత త పరిష్కరాం పరిష్కరం కోసం నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని రేంజర్ పద్మారావ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి రేంజర్ రవికుమార్, బీట్ అధికారి ప్రేమ్ కుమార్,కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోండ్ర రాంచందర్ రెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ రామడుగు రవి, నాయకులు చేకూట శేఖర్, నాయకులు ఆశాది రాజన్న, బేర మహేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు

## కరపత్రం అవిష్కరణ

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**



కనక దుర్గా సేవ సమితి ఆధ్వర్యంలో అష్టలక్ష్మి శ్రీ దేవాలయ ఆవరణలో జరిగే 22.09.2025 నుండి 2.10.2025 వరకు జరిగే నవమ వర్ష దసరా శరన్నవరాత్రోత్సవాల వైదిక కార్యక్రమ వివరాల కరపత్రం శ్రీమాన్ నంబి వేణుగోపాల చార్యా ఆవిష్కరించారు అనంతరం మాట్లాడుతూ అంగరంగ వైభవంగా జరగనున్నాయి 22.09.2025 రోజున అశేష జన వాహిలి మధ్య అమ్మవారి ఊరేగింపు బైపాస్ రోడ్ నుండి మొదలై టవర్ మీదుగా అమ్మవారి మండపం కు చేరుకొని గోవిందుల రాధాకృష్ణ ఋత్వికుల ఆధ్వర్యంలో ఘనంగా కలశ స్థాపన చేసి అమ్మవారి భవనిలకు దీక్ష స్వీకరంతో మొదలై ప్రతి రోజు అమ్మవారు వివిధ రూపాలలో పదకొండు రోజుల పాటు భక్తులకు దర్శనం ఇస్తారని తెలిపారు. మాతలు, భక్తులు పాల్గొని అమ్మవారి కృపకటాక్షాలు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో కనకదుర్గ సేవా సమితి సభ్యులు, కార్యకర్తలు, భక్తులు, పాల్గొన్నారు..

## ఉత్తమ ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం



**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ మండలం శాలపల్లి - ఇందిరానగర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం పప్పుల శారద ను సోమవారం పలువురు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శాలపల్లి పద్మశాలి గ్రామశాఖ అధ్యక్షులు వేముల రమేష్, బిసి ఆజాది ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు చిలుకమారి శ్రీనివాస్, జడల సదాశివ, ముషం సత్యం, నగేష్, శ్రీనివాస్, అంజయ్యా, సుధాకర్, మాజీ ఎంపిటిసి గద్దెల లలిత, ప్రాథమిక పాఠశాల చైర్మన్ మ్యాడద శ్రీలత, బింగి రాణి, ఎడ్ల రిషిత, కొడిగోటి రాణి, దేవోజు స్వరాజ్యం, కేత అనిత తదితరులు పాల్గొన్నారు.

### వాహనం అదుపుతప్పి స్తంభానికిఢీకొని యువకుడు మరణం

**బుగ్గారం ప్రభాతవార్త:**

తజక్క ఆనంద్ తండ్రి పేరు వెంకన్న,25 సంవత్సరాలు, ఎస్సీ మాల, గ్రామము శెకల్ల బుగ్గరం మండలం అను వ్యక్తి అతని అత్త గారి ఊరు అయిన బతికేపల్లి గ్రామానికి రావడానికి శెకల్ల గ్రామం నుండి బయలు దేరి మార్గ మధ్యలో లింగపూర్ గ్రామ శివారులో గల ఎల్లమ్మ ఆలయం వద్దకు రాగానే జక్క ఆనంద్ నడుపుతున్న బైక్ అదుపు తప్పి రోడ్ పక్కన గల విద్యుత్ స్తంభం ను ఢీకొట్టి అక్కడికక్కడే మరణించగా మృతుడి తండ్రి జక్క వెంకన్న తండ్రి పేరు జానయ్యా,56 శె కల్ల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పెగడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దర్యాప్తు చేస్తున్నారు

## ముగిసిన రాజకీయ పార్టీల మీటింగ్

**ఎంపీటీసీ జడ్పిటిసి ఓటర్ల జాబితా వివరణ పూర్తి**

**మండల ఎంపీడీవో భీమేష్**



**బీర్‌పూర్-నప్రభాతవార్త:**

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో ఆయా రాజకీయ పార్టీల అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్యదర్శులతో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు ఎంపీటీసీ జడ్పిటిసి వారిగా ఓటర్ల జాబితా మరియు పోలికేంద్రాలపై అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులతో చర్చించి ఓటర్ల జాబితా మరియు పోలింగ్ కేంద్రాలపై ఆయా పార్టీల నాయకులకు వివరించి తెలిపినట్టు మండల ఎంపీడీవో భీమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పార్టీల నాయకులు అధ్యక్షులు పాల్గొన్నారు.

## తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్‌గా విజయ్

**చందుర్తి సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:**



చందుర్తి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ గా గుడిసె విజయ్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. బ్యాంకులో మేనేజర్‌గా పని చేస్తున్న అనుజా జోషి హైదరాబాద్‌కు బదిలీపై వెళ్లగా నూతన మేనేజర్ గుడిసె విజయ్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. సిద్దిపేట జిల్లా పుల్లూరు గ్రామీణ బ్యాంక్ మేనేజర్ గా పని చేస్తున్న విజయ్ ని చందుర్తికి బదిలీ చేయగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామన్నారు, రైతులకు, మహిళా సంఘాల సభ్యులకు బ్యాంకు ద్వారా ఎప్పటికప్పుడు సేవలందిస్తామన్నారు. అలాగే ఇదే బ్యాంకులో పనిచేస్తున్న ఫీల్డ్ ఆఫీసర్ రాహుల్ గద్వాల జిల్లాకు బదిలీపై వెళ్లారు, ఇరువురిని స్థానిక నాయకులు బ్యాంకు సిబ్బంది శాలువలతో సన్మానించారు.

## బతుకమ్మ తెప్పకు భూమిపూజ

**రుద్రంగి ప్రభాత వార్త:**



రుద్రంగి మండల కేంద్రంలోని పోచమ్మ కుంట వద్ద బతుకమ్మ తెప్ప నిర్మాణం కోసం 5 లక్షల రూపాయల నిధులు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంజూరు చేసిన సందర్భంగా ఈ రోజు స్థానిక కాంగ్రెస్ నాయకులు భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.గత మూడు రోజుల క్రితం 20 లక్షలు మంజూరు కాగా రామకృష్టపూర్ పల్లె,అచ్చయ్యకుంట, ఎల్లయ్యకుంట వద్ద నిర్మించే బతుకమ్మ తెప్పలకు ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ భూమి పూజ చేశారని ఈరోజు మరో ఐదు లక్షలతో పోచమ్మ కుంట వద్ద బతుకమ్మ తెప్పకు భూమిపూజ చేశామని అన్నారు. ప్రజలు మహిళల కోరిక మేరకు బతుకమ్మ తెప్పల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, ప్రాంతీయ సాంస్కృతిక వారసత్వాన్ని పరిరకిస్తూ, మహిళల అధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు ఈ తెప్పలు ఉపయోగపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి ఎన్నారై విరాళం

**చందుర్తి సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** చందుర్తి మండల కేంద్రంలో శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి ప్రముఖ ఎన్నారై దారం సతీష్ రెండు లక్షల 116 రూపాయలను విరాళంగా సోమవారం అందజేశారు, గ్రామంలో మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి ఇప్పటికే పలువురు విరాళాలను అందజేయగా ఆలయ నిర్మాణం వేగవంతంగా జరుగుతుంది, ఆలయ నిర్మాణానికి ఆర్థిక సాయం అందజేసిన సతీష్ ను గ్రామ ప్రముఖులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిప్పని శ్రీనివాస్, గొట్టె ప్రభాకర్, చిలుక పెంటయ్యా, కత్తి తిరుపతి, పులి సత్యంపాల్గొన్నారు.



## అనారోగ్యంతో వ్యక్తి ఆత్మహత్య

### కొద్ది రోజుల క్రితం గల్ఫ్ నుండి వచ్చిన గల్ఫ్ కార్మికుడు

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం మంగేల గ్రామానికి చెందిన కందుకూరి రాజేశం వయసు 45 సంవత్సరాలు అనునతడు 2023 సంవత్సరంలో ఉపాధి నిమిత్తం దోహ కత్తర్ దేశం వెళ్లి ఉపాధి పొందు తున్నాడు. అనారోగ్య కారణాలతో కొద్ది రోజుల క్రితం గల్ఫ్ నుండి ఇంటికి తిరిగి వచ్చాడు. గత 20 రోజుల క్రితం ఇంటికి తిరిగి వచ్చినప్పటినుండి విపరీతమైన తలనొప్పితో బాధపడుతూ మానసిక ఒత్తిడికి గురై మందులు వాడిన తగ్గకపోవడంతో జీవితం పై విరక్తి చెంది ఈనెల 6వ తేదీ న ఉదయం 10 గంటలకు ఇంట్లో నుండి ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఇంట్లో నుండి వెళ్లినప్పటి నుండి కుటుంబ సభ్యులు అన్నిచోట్ల అతని ఆచూకీ కోసం వెతకగా చివరగా మంగేల గ్రామ అడవి లోపల గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి కొడుకు కందుకూరి చంద్రశేఖర్ మండల పోలీస్ స్టేషన్ వారికి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసే దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్.ఐ రాజు తెలిపారు.

## ఉపాధ్యాయులే దేశానికి వెన్నెముక

### - ఝాన్సీరాణి - రవీందర్

కమలాపూర్, ప్రభాత వార్త:



ఉపాధ్యాయులే దేశానికి వెన్నెముక అని వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తౌటం ఝాన్సీరాణి – రవీందర్ తెలిపారు. సోమవారం కమలాపూర్ మండల కేంద్రంలోని మండల విద్యాధికారి కార్యాలయంలో ఎంఈఓ శ్రీధర్ అధ్యక్షతన జరిగిన గురుపూజోత్సవ, ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల కార్యక్రమంలో ఎంపీడీవో గుండె బాబు, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్ విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేశారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పురస్కారాలు అందుకున్న ఉపాధ్యాయులు బి. లక్ష్మారెడ్డి, ఎం. స్వర్ణ, ఎల్. సంధ్యారాణి, బి. సుమ, అన్నమ్మ, జి. స్వరూప రాణి, సిహెచ్ విజయ కుమారి, ఎ. భవాని, డి. సదానందం, ఎస్. ధనలక్ష్మిలు తమ గౌరవాన్ని వ్యక్తం చేసేలా సన్మానాన్ని అందుకున్నారు. ఈ వేడుకలో పురస్కార గ్రహీతలు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మండల వనరుల కేంద్ర సిబ్బంది పాల్గొని గురువులకు నివాళులు అర్పించారు. ఈ గురుపూజోత్సవ వేడుక విద్యారంగంలో గురువుల కృషిని గుర్తించి, వారిని సన్మానించడం ద్వారా గురుశిష్యుల బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఎంపిడివో అన్నారు. ఈ సందర్భంగా ఝాన్సీరాణి రవీందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల స్వార్థం విద్యార్థుల ప్రతిభావంతమైన వృద్ధిలో ఉంటుందని, దేశానికి రైతు, సైనికుడు ఎంత ముఖ్యమో ఉపాధ్యాయుడు అంతే ముఖ్యమని అన్నారు. సైనికుడిని తయారు చేసేది ఉపాధ్యాయుడేనని, ఆధునిక సాంకేతిక వ్యవసాయ విధానానికి కూడా ఉపాధ్యాయుడే అవసరమని పేర్కొన్నారు. " జై జవాన్, జై కిసాన్" అనే నినాదంతో పాటు " జై ఉపాధ్యాయ" అనే నినాదం కూడా ఉండాలని ఉపాధ్యాయులను కొనియాడారు.

## దుబ్బ రాజన్నను దర్శించుకున్న కలెక్టర్

సారంగాపూర్ ప్రభాత వార్త :

మండలంలోని పెంబట్లకోనాపూర్ గ్రామ దుబ్బరాజేశ్వరస్వామి ఆలయం లో సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ దంపతులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అభిషేకం చేశారు. దేవాలయమునకు వచ్చిన కలెక్టర్ దంపతులకు దేవాలయ కార్యనిర్వ హణాధికారి అర్చకులుచే పూర్ణకుంభ తో స్వాగతం పలికారుప్రత్యేకపూజల అనంతరం వేదఆశీర్వాదము,స్వామివారి శేష వస్త్రము, చిత్రపటం, ప్రసాదములు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఈవో అనూష,తహసీల్దార్ వాహిదోద్దీన్, ఆలయ అధికారులు రజనీకాంత్, శివ అర్చకులు పాల్గొన్నార



## ఆటలు మానసికోల్లాసానికి ఎంతో ఉపయోగం

### -మండల విద్యాశాఖాధికారి దామోదర్ రెడ్డి

మల్లాపూర్ ప్రభాతవార్త:



మండల స్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆటల పోటీలు జిల్లా స్థాయి ఎంపిక పోటీలు చిట్టాపూర్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖాధికారి దామోదర్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఆటలు మానసికోల్లాసానికి, క్రమశిక్షణ అలవర్చుకోవడానికి,వ్యక్తి పరిపూర్ణ వికాసానికి దోహదపడు తాయని ఇది కేవలం ప్రభుత్వ పాఠశాలలలో విశాలమైన మైదానంలో సాధ్యమని తెలిపారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మన్న ,ఇంచార్జ్ ప్రధానో పాధ్యాయులు కృష్ణస్వామి, ఎస్‌జిఎఫ్ మండల కార్యదర్శి చంద్రకళ వివిధ పాఠశాలల వ్యాయమ ఉపాధ్యాయులు,అన్ని పాఠశాలల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అరెస్టను ఖండించిన బిజెపి నాయకులు

వేములవాడ, ప్రభాతవార్త.




విద్యార్థుల అరెస్టను ఖండించిన బిజెపి నాయ కులు ఖండించారు. సోమ వారం బిజెపి రాష్ట్ర నాయకులు రేగుల మల్లికార్జున్ మాట్లాడుతూ అగ్రహారం డిగ్రీ కాలేజీలో కేవలం 500 నుంచి 600 మంది విద్యార్థులకు మాత్రమే వసతులు ఉంటే జెఎన్‌టియు విద్యార్థులను ఇదే డిగ్రీ కాలేజీలో కొనసాగిం చడం శోచనీయమని అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే జెఎన్‌టియుకి కేటాయించిన భూమిలో కాలేజీ నిర్మించి, వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని వెంటనే విద్యార్థులకు వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంటి మహేష్, అనిల్, రంజిత్ తదితరులున్నారు.

## మండల ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

సారంగాపూర్ ప్రభాత వార్త:





మండల కేంద్రంలో సోమవారం సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవమును పురస్కరించుకొని సా ఉత్తమ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా ఎంపికైన 24 మంది ఉపాధ్యాయులను ఎంపీడీవో చౌడారపు గంగాధర్ మండల విద్యాధికారి కిషోర్ గారు సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గంగాధర్ మాట్లాడుతూ గురువు విద్యార్థులకు పాఠాలు చెప్పడమే కాకుండా మంచి మనిషిగా ఎదగడానికి మార్గదర్శకుడని పిల్లలను సమాజంలో ఒక మంచి స్థానంలో నిలబెట్టేది గురువు మాత్రమేనని పేర్కొన్నారు.మండల విద్యాధికారి కిషోర్ మాటా ్లడుతూ ఉపాధ్యాయులను గౌరవించడం అంటే జ్ఞానాన్ని విద్యను గౌరవించ డమేనని అన్నారు.ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు సత్యానా రాయణ,అచ్యుత రెడ్డి మధుసూదన్, యుగంధర్ వర్మ గోవర్ధన ప్రసాద్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు




## కరీంనగర్ డైరీ పార్లర్ ప్రారంభించిన ఎమ్మెల్యే

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కరీంనగర్ డైరీ పార్లర్ కేంద్రాన్ని కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల డాక్టర్ సంజయ్ సోమవారం ప్రారంభించారు.ఆయన వెంట కరీంనగర్ డైరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, ఎలాల దశరథ్ రెడ్డి, నేమూరి సత్యనారాయణ,జాజాల జగన్ రావు,కంఠం రమేష్, చిన్నారెడ్డి, జెడి సుమన్,కరీంనగర్ డైరీ పార్లర్ నిర్వాహకులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాల భవన నిర్మాణానికి నిధులు మంజూరుకు వినతి

### – కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు



మెట్‌పల్లి,ప్రభాతవార్త:

మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనం శిధిలావస్థకు చేరుకోవడంతో..ఇట్టి పాఠశాల నూతన భవన నిర్మాణానికి రూ. మూడు కోట్ల 60 లక్షలు మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు సోమవారం హైదరాబాద్‌లో వినతిపత్రం అందచేసినట్లు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క సమస్య పట్ల సానుకూలంగా స్పందించారని తెలిపారు.జువ్వాడి కృష్ణారావు వెంట మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం,మల్లాపూర్ మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు నల్ల రాజన్నతదితరులు ఉన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు కు హెల్త్ స్కీం వర్తింపజేయాలని మాజీ మంత్రి రాజేశం గౌడ్ వినతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబుని మాజీ మంత్రులు రాజేశం గౌడ్,రామ కిషన్‌రావు సచివాల యంలోని మంత్రి చాం బర్‌లో కలిశారు. ఈ సంద ర్భంగా, మాజీ శాసన సభ్యులు మరియు మాజీ శాసనమండలి సభ్యుల హెల్త్ స్కీమ్‌కు (ఎల్ హెచ్ ఎస్) సంబంధించిన ఫైల్ ఫైనాన్స్ సెక్రటరీ వద్ద పెండింగ్‌లో ఉన్న విషయాన్ని మంత్రి శ్రీధర్ బాబు కి వివరించారు.ఈ అంశంపై సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు వెంటనే ఫైనాన్స్ సెక్రటరీ తో ఫోన్‌లో మాట్లాడి, ఈ విషయంపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## సీఈసీ విద్యార్థులకు పాఠాల బోధన

*.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.*



.తంగళ్ళపల్లి మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ సోమవారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కిచెన్, వంట గది, స్టోర్ రూమ్, బోజనానికి వినియోగించే ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. ఆర్ఓ ప్లాంట్ వినియోగంలో ఉందా? లేదా అని ఆరా తీశారు.అన్ని తరగతి గదుల్లో బోధన కొనసాగుతుండగా, పరిశీలించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరుపై ఆరా తీశారు. సీఈసీ విద్యార్థులకు ఎకనామిక్స్ పాఠాలు బోధించి, పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యాలయం ఆవరణలో గడ్డి, ఇతర వ్యర్థాలు వెంటనే తొలగించాలని పంచాయతీ కార్యదర్శిని కలెక్టర్ ఆదేశించారు..

## ప్రజావాణిలో 154 దరఖాస్తులు స్వీకరణ

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవా(ప్రజావాణిలో*



ప్రజల నుంచి 154 దరఖాస్తులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ స్వీకరించి పరిష్కారానికి ఆదేశించారు. జిల్లా సిరిసిల్ల సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, జెడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 10న స్థానిక సంస్థల తుది ఓటర్ జాబితా ప్రచురణ

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త సెప్టెంబర్*



స్థానిక సంస్థల తుది ఓటర్ జాబితా ప్రచురణ జరుగుతుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఓటర్, పోలింగ్ కేంద్రాల జాబితా పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మాట్లాడుతూ స్థానిక సంస్థలైన ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల నిర్వహణకు డ్రాఫ్ట్ ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను విడుదల చేయడం జరిగిందని అన్నారు. 650 ఓటర్లకు ఒక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో 123 ఎంపిటిసి ,12 జడ్పిటిసి స్థానాలకు స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనున్నాయని, వీటి పరిధిలో 3,53,351 ఓటర్లు ఉన్నారని, 278 లొకేషన్స్ లో 712 పోలింగ్ స్టేషన్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఒక మేజర్ గ్రామ పంచాయతీ 2 ఎంపీటీసీ స్థానాల పరిధిలో ఉంటే ఒక కుటుంబంలోని సభ్యులందరూ ఒకే ఎంపీటీసీ స్థానంలో ఓటర్లుగా ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు. డ్రాఫ్ట్ ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాలపై ఎటువంటి అభ్యంతరాలు ఉన్న సెప్టెంబర్ 8 సాయంత్రం లోపు అందించాలని, సెప్టెంబర్ 9న అభ్యంతరాలను పరిష్కరించి సెప్టెంబర్ 10న తుది ఓటర్ జాబితా ప్రచురించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో వినోద్ కుమార్, సంబంధిత అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

## కందికట్కూర్ లో అక్షరాస్యత దినం

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



మండలములోని కంది కట్కూరు ప్రభుత్వ పాఠశాలతో పాటు ఆయా పాఠశాలల్లో సోమవారం అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ చదువు యొక్క ప్రధాన్యత గూర్చి విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాంబయ్య, మల్లారెడ్డి, ప్రవీణ్ కుమార్, శంకరయ్య,విద్యార్థులు పాల్గొన్నారు.

## యూరియా కోసం మన గ్రోమోర్ వద్ద బారులు తీరిన రైతులు

*మోత్కూర్ సెప్టెంబర్ 8 ప్రభాతవార్త*

గత కొద్ది రోజులుగా యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యూరియా వచ్చిందని తెలిస్తే చాలు రైతులు ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ షాప్ లో వద్ద బాలు తీరుతున్నారు. సోమవారం మన గ్రోమోర్ సెంటర్ వద్ద యూరియా కోసం రైతులు బారులు తీరారు. పోలీస్ బందోబస్తు మధ్య రైతులకు యూరియాను అమ్ముతున్న వైనాన్ని చూసి ప్రభుత్వ తీరుపై ప్రజలు విమర్శిస్తున్నారు. సోమవారం పోలీస్ పహారాలు మన గ్రోమోర్ సెంటర్ వద్ద యూరియాను రైతులు బారులు తీరి కొనుక్కున్నారు.

## కొరత లేకుండా యూరియా అందించాలి

*అడ్డగూడూరు, సెప్టెంబర్ 08 ప్రభాతవార్త:*



రైతులకు కొరత లేకుండా సరిపడే యూరియాను అందించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించి ఎమ్మార్వో శేషగిరిరావుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చేడే చంద్రయ్య మాట్లాడుతూ.. రైతులు సొసైటీల వద్ద తెల్లవారుజామున క్యూలో నిలబడ్డ యూరియా అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వ్యవసాయ సీజన్ దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించి తక్షణమే రైతులకు సరిపడా యూరియాను అందించాలని కోరారు. ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు రైతులకు ఎకరాకు రూ.25వేల నష్టపరిహారం అందించి ఆదుకోవాలని అన్నారు. వర్షాలకు ఇల్లు కూలిపోయిన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలన్నారు. అడ్డగూడూరు, గోవిందపురం గ్రామాల మధ్యల నక్కల గండి వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. మానాయకుంట నుండి చౌల్లరామారం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలని తెలిపారు.కొత్త, పాత రేషన్ కార్డులు కలిగిన కుటుంబాలకు గృహ జ్యోతి వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రేకల శ్రీనివాస్, ఉప్పల శాంతి కుమార్, కందుకూరి వెంకన్న, బెల్లి శ్రీకాంత్, చెడే నాగేష్, నాగిరెడ్డి, గూడేల్లి యాదయ్య,యాట రామచంద్ర శీలం వెంకన్న, చెడే సుందరయ్య, వెంకన్న, సురేష్, నాగార్జున్, మారయ్య, నక్క మల్లయ్య, లింగయ్య యానాల లింగారెడ్డి, ఎడ్ల వెంకటయ్య బవరోజు శంకరయ్య, పల్స వెంకటయ్య, బొంగు మాయవెల్లి, కందుకూరి సోమయ్య, చిప్పలపల్లి మొగులయ్య, నిమ్మల కంఠం, పోగుల కనకయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.




## జీవో 99 రద్దు చేయాలి

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

ఎస్సీ వర్గీకరణకై ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 99 రద్దు చేయాలని జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు దోసల చంద్రం డిమాండ్ చేశారు. సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎస్సీ మాల ఉద్యోగస్తులు మరియు విద్యార్థులు ప్రభుత్వ రంగం, ప్రైవేట్ రంగంలో 16 వ సంఖ్యను 22 పెంచడం మూలంగా మాల సమాజానికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. జీవో 99 చట్టాన్ని రద్దు చేయాలని కోరారు. చట్టాన్ని రద్దు చేస్తూ ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ముట్టడికి ముందే తెల్లవారుజామున పోలీసులు తమ వారిని ముందస్తు అక్రమ అరెస్టులు చెయ్యడం జరిగిందన్నారు. కాంగ్రెస్ కు మాలలు అండగా ఉండి ప్రభుత్వాన్ని అధికారంలో కి తెస్తే మాలలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ఇకనైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలలకు న్యాయం జరిగేలా జీవోను రద్దు పరచాలని కోరారు.

## ఉపాధ్యాయుల కొరత తీర్చాలని కలెక్టర్ కు వినతి



*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

మండలంలోని కందికట్కూరు గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీర్చాలని గ్రామస్థులు జిల్లా కలెక్టర్సందీప్ కుమార్ ఝూ కిసోమవారం వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షులు బత్తిని కావ్య ఆధ్వర్యంలో తల్లిదండ్రులు విన్నవించారు.పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయులకు ఒకరు బదిలీ అయి వెళ్లిపోయారని పేర్కొన్నారు. ప్రధాన ఉపాధ్యాయులు ఈ నెలలోపదవి విరమణ కు సిద్ధంగా ఉన్నారన్నారు.85 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో ఒకరు మాత్రమే ఉపాధ్యాయులు గా ఉన్నారని తెలిపారు.విద్యార్థుల చదువు, భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని వెంటనే ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో గుగ్గిళ్ళ రవళి,కాంతవ్వ,తంగళ్ళపల్లి గౌతమి,నార్ల పద్మ,బత్తుల రమ,పైడి నిర్మల,రాచకొండ అన్నపూర్ణ,అంగూరు సదాలక్ష్మి మ్మ,జక్కుల లత,టేకు రేణుక,కంకణాల లాస్య,రజిత, జ్యోతి,హరిత,దేవరకొండ సత్యలక్ష్మి మ్మ పాల్గొన్నారు.

## బాలిక శస్త్ర చికిత్సకు కలెక్టర్ ఆర్థిక సహాయంరూ.

## 74,938 చెక్కు అందజేసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



శస్త్ర చికిత్సకు ఓ బాలిక కలెక్టర్ ఆర్థిక సాయం అందజేశారు. ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామానికి చెందిన మిడిదొడ్డి భాగ్య కూతురు వెన్నెముకకు సంబంధించిన సమస్యతో బాధపడుతున్నది. వైద్యులు ఆపరేషన్ చేయాలని సూచించారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురుకావడంతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝూను ఆ కుటుంబ సభ్యులు కలిసి విన్నవించారు. వెంటనే స్పందించిన కలెక్టర్ ఆ బాలిక వెన్నెముక శస్త్ర చికిత్స కోసం రూ. 74,938 ఆర్థిక సహాయం చెక్కును మిడిదొడ్డి భాగ్యకు సోమవారం అందజేశారు. తమ కూతురు ఆపరేషన్ కోసం ఆర్థిక సహాయం అందించిన కలెక్టర్ కు మిడిదొడ్డి భాగ్య, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

,ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు.సోమవారం కలెక్టరెట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్, ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధా న్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 29 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని



వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. ఎస్.లత,జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల ఆర్డీఓలు మధు సుధన్, శ్రీనివాస్, జివాకర్ రెడ్డి, వివిధ జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవే ేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డే - బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

### -జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 13 మంది అర్జీదారులతో ఎస్పీ గారు స్వయంగా కలసి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్‌డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## జిల్లా స్థాయి సెమినార్ విజేత

## తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థి రిశ్వంత్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



టీచర్స్ భవన్‌లో సోమవారం జరిగిన జిల్లా స్థాయిా సైన్స్ సెమినార్ లో 18 పాఠశాలల విద్యార్థులు పాల్గనగా తెలంగాణ మోడల్ స్కూల్ మల్లాపూర్ పదవ తరగతి విద్యార్థి సెవ్వ రిశ్వంత్ సెప్టెంబర్18 న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి సెమినార్‌కి ఎంపికైనట్లు జిల్లా విద్యాధికారి కె రాము తెలియజేశారు.రెండవ స్థానంలో కెజిఆర్ హైస్కూల్‌కి చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థి వి శ్రీనిష్ నిలిచినట్లు తెలిపారు.

## రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష నిర్వహించిన ఎంపీడీవో రమాదేవి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ ఎంపీడీవో కార్యాలయంలో ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపీడీవో రమాదేవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఓటర్ల జాబితా పోలింగ్ ప్రక్రియపై అభ్యంతరాలు సలహాలు స్వీకరించారు పార్టీల సహకారంతో ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని నిర్ణయించారు.ఈ చర్చలో వివిధ రాజకీయ పార్టీల ప్రతి నిధులు పాల్గొన్నారు

## ఇంటర్ విద్యార్థులకు ధ్యాన శిక్షణ తరగతులు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం రోజున ఇంటర్మీడియట్ బోర్డ్ కార్యదర్శి ఆదేశాల మేరకు హర్ట్ ఫుల్ నెస్ స్వచ్ఛంద సంస్థ జిల్లా కన్వీనర్ మంచాల కృష్ణ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు ధ్యాన శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ శిక్షణ తరగతులు మూడు రోజులపాటు జరుగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి శిక్షణ నిపుణులు మంచాల కృష్ణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ధ్యానం పైన అవగాహన కలిగి ఉండాలని, నిత్యం ధ్యానం చేయడం వలన అనేక శారీరక, మానసిక సమస్యలను దూరం చేసుకోవచ్చని, చదువుపైన ఏకాగ్రత సాధించవచ్చని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె. వేణు, కళాశాల స్టూడెంట్ కౌన్సిలర్ డాక్టర్ పి. తిరుపతి, అధ్యాపకులు, ఆఫీస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పది రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం



జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

మిషన్ శక్తి జిల్లా మహిళా సాధికారత బృందం నిర్వహిస్తున్న పది రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం లో భాగంగా సోమవారం రోజున తారక రామ్ నగర్‌లో ఉన్న జిల్లా పరిషత్ పఠశాలలో ఆడపిల్లలలో ఎదుర వుతున్న రక్తహీనత రుతుక్రమ శుభ్రత గురించి తెలియజేస్తూ రక్తహీనత నివారణపై రుతుక్రమంలో పాటించవలసిన జాగ్రత్తల గురించి విద్యార్థులకి వివరించడం జరిగింది పాఠశాలలో ఉన్న పిల్లలకి మహిళా భివృద్ధి శిశు సంక్షేమ శాఖ ద్వారా అందించే సేవల గురించి వివరించారు ఇందులో భాగంగా హారిణి ఐఈసి కన్సల్టెంట్ స్వచ్ఛ భారత్ మిషన్ వారు రుతుక్రమంలో పాటించాల్సి న జాగ్రత్తగా గురించి విద్యార్థులకు వివరించారు అనంతరం పాఠశాలలోని బాలికలకి శానిటరీ పాడ్స్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఊటూరి మహేష్ పి జి హెచ్ ఎం మహిళా సాధికారత కేంద్ర బృంద సిబ్బంది జెండర్ స్పెషలిస్ట్ స్వప్న గౌతమి హేమ శ్రీ వైద్యశాఖ సిబ్బంది ఆర్ వజ్ర డీ. సంధ్యారాణి మెడికల్ శాఖ సిబ్బంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది

# జగిత్యాల వార్త



## పీఎం శ్రీ బీర్పూర్ ప్రాథమిక పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు

-మధ్యాహ్నం భోజనంకు కూరగాయల పంపిణీ
-పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్



బీర్ పూర్ ప్రభాత వార్త

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లోని పీ.ఎం.శ్రీ.ఎం.పీ.పీ.ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులను నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జూపాక సుదర్శన్ ఎల్.ఎఫ్.ఎల్. హెచ్.ఎం ఆధ్వర్యంలో సోమవారం రోజు పాఠశాల ఆవరణలో సేంద్రియ ఎరువులతో కూడిన కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కిచెన్ గార్డెన్ లో టమాట, బీరకాయ,వంకాయ బెండకాయ, సొరకాయ, కొత్తిమీర కాకర, క్యాబేజీ, మిర్చి పంటలు పైపు కంపోస్ట్ మరియు వర్మి కంపోస్ట్ ద్వారా వచ్చిన ఎరువుల నుండి కూరగాయలను పండిస్తున్నా మన్నారు. కిషన్ గార్డెన్ లో పండించిన పంటలను సోమవారం రోజు విద్యార్థులకు తాజా తాజా బెండకాయలు, వంకాయలు, మిర్చి ,కొత్తిమీర ,బీరకాయలు మధ్యాహ్న భోజనం వంట సిబ్బందికి ఇవ్వడం జరిగిందని తెలిపారు.వారానికి మూడుసార్లు కిచెన్ గార్డెన్ లో పండించిన కూరగాయలు మధ్యాహ్న భోజనమునకు ఇస్తున్నామన్నరు. విద్యార్థులు ఆరోగ్యంతో ఉండడం ద్వారా అభ్యసనం పట్ల ఆసక్తి పెంచుకుంటున్నారని విద్యార్థులలో రక్తహీనతను తగ్గించడానికి జ్ఞాపకశక్తిని పెంపొందించడానికి కిచెన్ గార్డెన్ లోని తాజా కూరగాయలు ఉపయోగపడుతున్నాయని ,ఈవీఎస్ పాఠ్యాంశంలో ఉన్న ఆహారం ఆరోగ్యం, పండ్లు కూరగాయలు, చెట్లు ఉపయోగాలు ప్రత్యక్షంగా విద్యార్థులు పరిశీలించి నేర్చుకుంటున్నారని ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సముద్రాల శ్రీలత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్,ఉపాధ్యాయులు మ్యాన రమాదేవి,భోగ నాగరాణి, బి .స్వరూప, బి .లలిత, బి .మోనిక మరియు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా చంద్రప్రకాష్

### -మంత్రి లక్ష్మణ్‌కుమార్ చేతుల మీదుగా పురస్కారం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా పెద్దిరెడ్డి చంద్ర ప్రకాష్ రెడ్డి ఎంపిక కాగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి వడ్లూరి లక్ష ్మణ్ కుమార్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి కలెక్టర్ సత్యప్రసాద్ చేతుల మీదుగా అవార్డు స్వీకరించారు. జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కొండాపూర్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న పెద్దిరెడ్డి చంద్ర ప్రకాశ్ రెడ్డి విద్య రంగంలో విశేష కృషి చేసి నందుకు గాను పాఠశాలలో పదవ తరగతిలో విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించడంలో పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెంచడంలో ఎంతగానో కృషి చేశాడు. దీంతో జిల్లా ఉత్తమ ఉపాధ్యా యులుగా ఎంపిక కాగా ఆదివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాల యంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అట్లూరి లక్ష ్మణ్ కుమార్ ఎమ్మెల్సీ జల్మె అంజిరెడ్డి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపా ధ్యాయ అవార్డు స్వీకరించారు. అవార్డు స్వీకరించి నందుకుగాను పిఆర్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆనందరావు అమర్నాథ్ రెడ్డి కొండాపూర్ పాఠశాల ఉపాధ్యాయులు మిత్రులు, విద్యార్థులు గ్రామస్తులు అభినందించారు.



## ఎంఓయులతో ప్రభుత్వ విద్యార్థులకు మరిన్ని రంగాల్లో సేవలు

**కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

ప్రభుత్వ,ప్రైవేటు భాగస్వామ్యంతో ఎంఓయులు ఒప్పందంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మరిన్ని రంగాల్లో సేవలు అందిస్తామని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.సోమవారం ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య ఒప్పందంలో భాగంగా కొత్తపల్లి (హవేళి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు "ట్రస్మా" అధ్యక్షుడు,నందిని కాన్వెంట్ నిర్వాహకుడు యాదగిరి శేఖర్ రావు జేఈఈ, ఐఐటి, నీట్ కోర్సు పుస్తకాలను ఉచితంగా అందజేశారు.ఈ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జిల్లాలో ప్రైవేటు పాఠశాలలతో ఒప్పందం కుదుర్చుకొని ప్రభుత్వ విద్యార్థులకు విభిన్న రంగాల్లో విజయవంతంగా శిక్షణ ఇప్పించామన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మరిన్ని సేవలు అందించేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్తామని తెలిపారు.విద్యార్థులు చదవడం, రాయడంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఉపాధ్యాయులు ప్రతినెలా రీడింగ్, రైటింగ్ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఐఐటీ,



నీట్ కోర్సు పుస్తకాలను సద్వినియోగం చేసుకొని పట్టుదలతో రాణించాలని అన్నారు. కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు ఉన్నాయని, ఇక్కడ విద్యార్థులు విభిన్న రంగాల్లో ఎంపిక అవుతున్నారని తెలిపారు. అనంతరం విద్యార్థులకు రాగి జావా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు నిర్వహిస్తున్న విటమిన్ గార్డెన్ ను పరిశీలించారు.కొత్తపల్లి మండల ప్రజా పరిషత్తులోని భవిత కేంద్రాన్ని సౌకర్యం దృష్ట్యా జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలకు మార్చుగా ఈ కేంద్రాన్ని కలెక్టర్ ప్రారంభించారు. పాఠశాలలోని ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ తుమ్మ ఆనందం,క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి,ప్రధానోపాధ్యాయుడు కన్నం రమేష్ పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## ప్రజావాణికి 300 దరఖాస్తులు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**



జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ పమేలా సత్పతి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. 300 అర్జీలు రాగా సత్వర పరిష్కారం కోసం వాటిని వివిధ శాఖల అధికారులకు బదిలీ చేసినట్లు తెలిపారు.పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.అడిషనల్ కలెక్టర్లు అశ్వినితానాజీ వాకడే,లక్ష్మీకిరణ్,మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు,ఆర్డీవోలు మహేశ్వర్,రమేష్ బాబులు పాల్గొన్నారు.

## మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**



నగరంలో మిలాద్ ఉన్ నబీ వేడుకలను మర్కజి మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ముస్లింలు ఘనంగా నిర్వహించారు. హుస్సేనీపుర బొంబాయి స్కూల్ నుంచి నాకా చౌరస్తా, మంచిర్యాల చౌరస్తా, డిఎఫ్ఎ చౌరస్తా, గీతా భవన్ చౌరస్తా బస్టాండ్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్, తెలంగాణ అమర వీరుల స్థూపం నుంచి రాజీవ్ చౌక్ కరీ ముల్లాషా దర్గా వరకు ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ చౌక్ వద్ద ఏర్పాటుచేసిన వేదిక వద్దకు కలెక్టర్ పమేలా సత్పతి,సిపి గౌస్ ఆలం హాజరై వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు ప్రసంగిస్తూ మహమ్మద్ ప్రవక్త జీవితం యావత్తు మానవాళికి ఆదర్శమన్నారు. హిందూ, ముస్లింల ఐక్యతను చాటుతూ గంగా జమున తెహజీబ్ లను కాపాడటంలో ఎప్పుడూ తెలంగాణ ముందుంటుందన్నారు.మర్కజి మిలాద్ కమిటీ అధ్యక్షుడు ఫరీదా బాబా, ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

## భర్త ఇంటి ముందు భార్య బైఠాయింపు

**మానకొండూర్: ప్రభాతవార్త:**



మానకొండూర్ మండల కేంద్రంలో ఒక మహిళ సోమవారం తన భర్త ఇంటి ముందు బైఠాయించి నిరసన తెలిపింది.గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం బతికెపల్లి గ్రామానికి చెందిన మమతకు మానకొండూర్ కు చెందిన రమేష్ తో 2020 నవంబర్ 7న వివాహం జరిగింది.నాలుగేళ్లు అన్యోన్యంగా సాగిన కాపురంలో కుటుంబ కలహాలు మొదలయ్యాయి.కుటుంబ కలహాల కారణంగా రమేష్ మమతను పుట్టింటికి పంపించాడు.మమత మహిళా పోలీస్‌స్టేషన్ ను ఆశ్రయించింది. పెద్దల సమక్షంలో పంచాయితీలు పెట్టినా రమేష్ తీరు మారలేదు. తనకు విడాకులు ఇవ్వాలని రమేష్ కోర్టులో కేసు వేశాడు.కేసు నడుస్తుండగానే రమేష్ వేరొక అమ్మాయితో పెళ్లి సంబంధం కుదుర్చుకున్నాడని మమత ఆరోపిస్తోంది.దీంతో ఆగ్రహించిన మమత, తనకు న్యాయం జరిగే వరకు ఇంటి ముందు నుంచి కదిలేది లేదని రమేష్ ఇంటి ముందు బైఠాయించింది.ఆమె రమేష్ ఇంటి ముందు బైఠాయించే సమయానికే రమేష్ కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి వెళ్లిపోయారు.న్యాయం జరిగే వరకు తన పోరాటం కొనసాగిస్తానని మమత తేల్చి చెప్పింది.

## లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం

**డాక్టర్. సన్నాజువేరియా**

**మానకొండూరు, ప్రభాతవార్త:**




గర్భస్థ లింగనిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని డాక్టర్. సన్నాజువరియా అన్నారు. సోమవారం మానకొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పి ఓ ఎం సి హెచ్ డాక్టర్. సన్నాజువరియా పాల్గొని మాట్లాడుతూ.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాదరణ ప్రసవాలను ప్రోత్సహించాలన్నారు. గర్భణీలు ప్రతినెల క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నిర్వహించుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలను అందిస్తుందని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి ఆర్థికంగా నష్టపోవద్దని సూచించారు.గర్భిణీలు వైద్యుల సలహా మేరకు పౌష్టికాహారాన్ని తీసుకున్నప్పుడే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా జీవిస్తారని తెలిపారు. తల్లిదండ్రులకు పుట్టబోయే బిడ్డ ఆడ,మగ ఇద్దరు సమానంగా చూసుకోవాలని సూచించారు. అనంతరం ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్. సల్మాన్, సిహెచ్ఓ రాజు నాయక్, హెల్త్ సూపర్వైజర్ జుబేర్, స్నేహలత, సరోజ,స్టాఫ్‌నర్స్ శానజబేగం,ఎల్‌టి మునీందర్,వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు ను తీర్చి దిద్దేది ఉపాధ్యాయులే

**ఎంపీడీవో మధుసూదన్**


**చిగురు మామిడి, ప్రభాతవార్త:**



ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని ఎంపీడీవో బాస మధుసూదన్ అన్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలోని రైతు వేదికలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి పురస్కరించుకొని నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవాన్ని మండల విద్యాధికారి పావని అధ్యక్షతన సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని అన్ని పాఠశాలలకు చెందిన 25 మంది ఉపాధ్యాయులను మెమొంటో, సర్టిఫికెట్, శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అపూర్వమైనదని అన్నారు.సమాజాభివృద్ధిలో కూడా ఉపాధ్యాయులు చేస్తున్న కృషి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని విద్యాధికారి అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

## శాతవాహన వైస్ చాన్సలర్ కి ప్రశంసాపత్రం

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**



కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ గా ఆచార్య ఉమేష్‌కుమార్ సమర్థవంతంగా విధులు, బాధ్యతలను నిర్వహిస్తున్నందుకు ఉత్తమ అధికారిగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నట్లు ఒక ప్రకటనలో యూనివర్సిటీ అధికారులు పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రం ఆగస్టు 15న స్వీకరించాల్సి ఉండగా అదే రోజు అమెరికా పర్యటన కారణంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరు కాలేకపోయారు. సోమవారం కలెక్టర్ ను తన కార్యాలయంలో కలిసి ఆ ప్రశంశాపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తో విశ్వవిద్యాలయంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించినట్లు ఆ ప్రకటనలో వెల్లడించారు.

## రూ.2.5 లక్షల ఎల్ఓసి మంజూరు

**ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నేత అంజుత్ రావు**

**మానకొండూర్: ప్రభాతవార్త:**

మండలంలోని గంగిపల్లి గ్రామానికి చెందిన జిల్లెల్ల సంపత్ కుమార్తె జిల్లెల్ల శిరీష నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుంది.శిరీషకు మెరుగైన చికిత్స అందించాలని ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణను కోరగా,స్పందించిన ఎమ్మెల్యే సత్యనారాయణ శిరీష చికిత్స కోసం రూ.2.5 లక్షల ఎల్ఓసీ మంజూరు చేశారు.ఎల్ఓసి మంజూరు చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు కాంగ్రెస్ నేత,మానకొండూర్ సింగిల్ విండో డైరెక్టర్ వాల అంజుత్ రావు కృతజ్ఞతలు తెలియజేశారు. నిరుపేద కుటుంబానికి ఆపదలో అండగా నిలిచిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కు రుణపడి ఉంటామని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు.3

# నిధుల దుర్వినియోగంపై స్మశాన వాటికలో నిరసన..

### ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు..

### సామాజిక కార్యకర్త స్వామి

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

రాష్ట్రంలోని 154 పురపాలక సంఘాలలో జమ్మికుంట వ్యాపార, వాణిజ్య కేంద్రం అటు అభివృద్ధిలోను, ఇటు ప్రభుత్వానికి పన్నుల చెల్లింపులోను ఎప్పుడు ముందు వరుసలోనే ఉంటూ, 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను నూరు శాతం టాక్స్‌లు చెల్లించడంతో రాష్ట్రంలోనే బెస్ట్ మున్సిపాలిటీగా పేరుపొందిన జమ్మికుంట మున్సిపాలిటిలో నిదుల దుర్వినియోగం జరిగిందని గతంలో ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందని ఇప్పటికి అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేసారు. సోమవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిదిలోని ఆబాది జమ్మికుంటలోని 13వ వార్డు స్మశాన వాటికలో సామాజిక కార్యకర్త బోళ్ల స్వామి నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీ పరిదిలోని ఆబాది జమ్మికుంట స్మశాన వాటికలో 2016-17 ఆర్థిక సంవత్సరంలో ఒక కోటి 46లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని, వీటిని ఖర్చులు చూపించారే తప్ప పనులు ముమ్మటికి జరగలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేసారు. అదే మాదిరిగా 2018-19 ఆర్థిక సంవత్సరంలో టియుఎఫ్ఐడిసి నుండి స్మశాన వాటికకు 40లక్షలు,14 ఎఫ్‌సి గ్రాంట్ నుండి 15లక్షలు నిధులు మంజూరు అయ్యాయని, మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో 5లక్షల రూపాయలు మంజూరు అయిన ఎక్కడ పనులు అక్కడే ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. గత పాలకవర్గం స్మశాన వాటిక పనులు పూర్తికాకముందే ప్రారంభించారని, మెట్లు, చుట్టూ కంపౌండ్ వాల్, లైట్స్ శివుని విగ్రహం, సిసి రోడ్డు పనులు పూర్తి కాలేదని అక్కడ 80లక్షలతో నిర్మించారని తెలిపిన, ఇప్పటి వరకు 35లక్షల పనులు కూడా పూర్తి కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. జిల్లా ఉన్నతాధికారులకు ఆర్‌టిఐ రూపాన (రైట్ టు ఇన్ఫర్మేషన్) బోళ్ల స్వామి అధికారులు అధారాలతో యుక్తంగా నిధుల కేటాయింపు వివరాలు ఇవ్వడంతో గత మే నెలలో ప్రజావాణిలో నిధుల దుర్వినియోగంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన ఇప్పటికి పట్టించుకున్న అధికారే కరువయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. 50వేల రూపాయలతో జెసిబి కిరాయికి తీసుకుని వీణవంక రూట్‌లో గల స్మశాన వాటిక మోరి కొద్ది దూరం వరకు ఉన్న కాల్వను సాఫ్ చేయడానికి 75లక్షల రూపాయలు కేటాయించడం పట్ల పట్టణ ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. మున్సిపాలిటీలో వచ్చిన నిధులపై నిధుల దుర్వినియోగానికి పాల్పడిన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త బోళ్ల స్వామి డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో నేదురి రాము, పిట్టల సదానందం, కొమ్ము రాములు, పిట్టల రాకేష్, కైలాసకోటి భిక్షపతి, కైలాసకోటి సంతోష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.



# రైతు ఏడ్చిన రాజ్యం.... ఎద్దు ఏడ్చిన యవసం బాగుపడదు

### -- బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*



రైతు ఏడ్చిన రాజ్యం.... ఎద్దు ఏడ్చిన యవసం బాగుపడదని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ అన్నారు. యూరియా పై రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై సోమవారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్ లో రైతాంగానికి యూరియా బస్తాలను సరఫరా చేయడంలో విఫలమైన ప్రభుత్వం, గత వేసంగిలో సన్న రకం వరి ధాన్యం విక్రయించిన రైతులకు బోనస్ డబ్బులు చెల్లించకుండా తాత్సారం చేస్తోందని ప్రభుతంపై ఆయన ధ్వజమెత్తారు. ఎన్నికల సమయంలో రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. దొడ్డు రకం ధాన్యం దిగుబడి కన్న సన్న రకం వరి ధాన్యం తక్కువ దిగుబడి వచ్చినా ప్రభుత్వం ప్రకటించిన క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లిస్తే ఆ నష్టాన్ని పూడ్చుకోవచ్చని ఆశ పడ్డ రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని, ఈ రైతు వ్యతిరేక ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వానికి సరైన ప్రణాళిక లేకపోవడంతోనే యూరియా సరఫరా చేయడంలో విఫలమైందన్నారు. యూరియా కొరత తీర్చడంతో పాటు తక్షణమే సన్న రకం వరి ధాన్యానికి సంబంధించిన బోనస్ డబ్బులను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఏ సీజన్ లో కూడా ఎరువుల కొరత లేదని ఆయన గుర్తు చేశారు. వెంటనే రైతాంగానికి బకాయి పడ్డ బోనస్ డబ్బులు చెల్లించనట్లయితే రైతులకు మద్దతుగా ఆందోళన కార్యక్రమాలతో పాటు నిరాహార దీక్షలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

# విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులు

*వీణవంక, ప్రభాత వార్త:*

తల్లిదండ్రుల తర్వాత తరగతి గదిలో విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని ఎంపిడిఓ మెరుగు శ్రీధర్, మండల విద్యాధికారి సుద్దాల శోభారాణి లు అన్నారు. సోమవారం వీణవంక మండల కేంద్రంలో ఎంపిపి కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవం రోజు మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కాబడ్డ 23 మందికి విద్యాధికారి అధ్యక్షతన ప్రశంసా పత్రముతో పాటు వారిని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ అన్ని వృత్తుల్లో కెల్లా ఉపాధ్యాయ వృతి పవిత్రమైందన్నారు. పాఠశాలల్లో తాము చేసిన కృషి ఫలితంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించడం ఆనందంగా ఉందని మనోభావాల్ని వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్ ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి, సంపత్, కుమారాచార్య, శ్రీనివాస్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మోసిన్, నాగిరెడ్డి లతో సన్మాన గ్రహీతలు పాల్గొన్నారు.

-- క్రీడలను ప్రారంభించిన ఎంపిడిఓ...

వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం ఎస్‌జిఎఫ్ క్రీడలను ఎంపిడిఓ మెరుగు శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సుద్దాల శోభారాణి, ప్రధానోపాధ్యాయుడు అశోక్ రెడ్డి తో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి యోగాసన ఛాంపియన్ షిప్ లో బంగారు పతకం కైవసం

### -- జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన నక్క సమన్విత్

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కమలాపూర్ మండలంలోని పిఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ కు చెందిన 10వ తరగతి విద్యార్థి నక్క సమన్విత్ రాష్ట్రస్థాయి యోగాసన ఛాంపియన్ షిప్‌లో అద్భుత ప్రతిభను ప్రదర్శించాడు. సెప్టెంబర్ 5 నుండి 7 వరకు నిర్మల్ పట్టణంలో జరిగిన ఈ పోటీలలో ఫార్వర్డ్ బెండ్ విభాగంలో సమన్విత్ బంగారు పతకాన్ని సాధించాడు. ఈ విజయంతో అతడు విజయవాడలో జరగనున్న జాతీయస్థాయి యోగాసన పోటీలకు ఎంపికయ్యాడు. ఈ విజయం తర్వాత పాఠశాల ప్రిన్సిపాల్ డా. జి. అనిత, ఉపాధ్యాయ బృందం సమన్విత్ ను అభినందించారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు రాజు మార్గదర్శకత్వంలో సమన్విత్ మరింత కష్టపడి జాతీయస్థాయిలో మంచి ప్రదర్శన ఇస్తాడని వారు ఆకాంక్షించారు. సమన్విత్ తల్లిదండ్రులు, గ్రామస్థులు కూడా అతని ప్రదర్శన పట్ల అభినందనలు తెలియజేశారు. సమన్విత్ సాధించిన ఈ ఘనత పాఠశాలకు, గ్రామానికి మరింత గౌరవాన్ని తెచ్చిపెట్టిందని తెలిపారు. ఇకపై జాతీయస్థాయి పోటీలలో సమన్విత్ ప్రతిభను చాటాలని అందరూ ఆశిస్తున్నారు.



## హుజూరాబాద్ వార్త



# పనిభారం తగ్గించాలని.. ఏఎన్ఎంల ధర్నా..

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

పనిభారం విపరీతంగా పెరిగిందని, అనవసర టార్గెట్లు పెట్టి ఒత్తిడి చేస్తున్నారని నిరసిస్తూ ఏఎన్ఎంలు ఆందోళన వ్యక్తం చేసారు. సోమవారం హుజురాబాద్ మండలంలోని చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎంలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎంలు



మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలుగా ప్రజలకు సేవలందించాల్సిన తమపై పరిపాలనాపరమైన, సాంకేతికపరమైన పనిభారాన్ని మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. 32 రకాల మొబైల్ యాప్‌లలో ఆన్‌లైన్ డేటా నమోదు చేయాల్సిన ఒత్తిడితో తమ పనిభారం మరింత పెరిగిందని, లేని గర్బిణీ స్త్రీల వివరాలను నమోదు చేయాలని టార్గెట్లు ఇస్తున్నారని, దాని వల్ల తాము మానసికంగా ఇబ్బంది పడుతున్నామని అన్నారు. ఒకసారి పూర్తి చేసిన పనిని మళ్లి మళ్లి చేయమంటున్నారని, ఇప్పటికే సమర్పించిన రిపోర్టులను తిరిగి అడుగుతున్నారని, దీని వల్ల సమయం వృథా అవుతుందని, ప్రజలకు సేవలు అందించడంలో జాప్యం జరుగుతుందని వెంటనే నిలిపివేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే, భవిష్యత్తులో ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు శారద, సరోజన, వజ్ర, కరుణ, శోభ, అబిద, సౌందర్య, రేణుక, పద్మ, కవిత, సైదా, సుమలత, శ్రీదేవి, రాజశ్రీ, సుభద్ర, సునీత, వనిత, జయ, జీనత్, వసంతలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# దివ్యాంగ విద్యార్థులకు ఉచిత నిర్ధారణ పరీక్షలు

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ సెకండరి బాలుర పాఠశాల ఆవరణలో సోమవారం జిల్లా విద్యాశాఖ, అలీమ్ కో ల సంయుక్త ఆధ్వర్యంలో హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లంతకుంట, సైదాపూర్, శంకరపట్నం మండలంలోని దివ్యాంగుల పిల్లలకు నిర్ధారణ పరీక్షలు జరిపారు. ఈ శిబిరంలో హుజురాబాద్ బస్తీ దవాఖాన డాక్టర్ జరీనా, జిల్లా సమగ్ర శిక్ష ఐఈ కో ఆర్డినేటర్ ఆంజనేయులు, హుజురాబాద్ మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్ లు పాల్గొని 6 మండలాలకు చెందిన 94 మంది దివ్యాంగులైన పిల్లలకు చికిత్సలు నిర్వహించారు. ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు పరీక్షలు నిర్వహించడమే కాకుండా వారికి అవసరమైన కృత్రిమ పరికరాలను అందించే కార్యక్రమం త్వరలో జరుగుతుందని తెలియజేశారు. ఈ ఉచిత నిర్ధారణ శిబిరంలో 6 మండలాల ఇంక్లూజివ్ రిసోర్స్ పర్సన్స్ బొంగుని వెంకటేష్, రావుల స్వాతి, సదయ్య, రాజ్ కుమార్, సీఆర్పీలు గూండా రాజిరెడ్డి, రవిబాబు పాల్గొన్నారు.

# హుజురాబాద్ లో విద్యార్థులకు చేతిరాత పోటీలు

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8, 9, 10వ తరగతుల విద్యార్థులకు చేతిరాత పోటీలు సోమవారం నిర్వహించారు. ఉత్తమ చేతిరాత కలిగిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శోభారాణి, గంగిశెట్టి మధురమ్మ, ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్, ఉపాధ్యాయులు సమ్మయ్య, పవన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాబోయే 2 రోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ జారీ**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



రానున్న 2 రోజుల పాటు పెద్దపల్లి జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా పెద్దపల్లి జిల్లాలో సెప్టెంబర్ 8, 9 తేదీలలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం వర్షాలు కురిసే అవకాశం ఉందని, పెద్దపల్లి జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేయడం జరిగిందని అన్నారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. నీటి వనరులలో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని,ఎక్కడ ఎటువంటి ప్రమాదాలు జర్గకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నామినేషన్ వేసిన సిఐటియు

గోదావరిఖని, ప్రభాతవార్త:



సిఐటియు అనుబంధ ఎన్టీపీసీ యునైటెడ్ ఎంప్లాయీస్ యూనియన్ ఎన్టీపీసీ గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు నామినేషన్ వేసింది. సోమవారం ఎన్నికల అధికారి,అడిషనల్ జనరల్ మేనేజర్ (హెచ్ఆర్)బిజోయ్ కుమార్ సిగ్దర్‌కు సోమవారం నామినేషన్ పత్రాలను యూనియన్ అధ్యక్షులు ఎన్.బిక్షపతి కార్యనిర్వాహక అధ్యక్షులు ఈదునూరి భూమయ్య,ప్రధాన కార్యదర్శి ఈ.రాజేశ్వర్,కోశాధికారి జి.బిక్షపతి, కార్యదర్శి రాసపల్లి కుమార్, ఆర్.వీరయ్య, ఐ.గణేష్ సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా జరుగనున్న ఈ ఎన్నికల్లో ఉద్యోగులు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా అవినీతి, లంచగొండి నాయకులకు బుద్ధి చెప్పి నీతి, నిజాయితీగా పనిచేస్తున్న ఎన్టీపీసీ యునైటెడ్ ఎంప్లాయిస్ యూనియన్‌ను గెలిపించాలని ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు.

## సురవరం సుధాకర్ రెడ్డి సేవలు అపూర్వం

గోదావరిఖని, ప్రభాతవార్త.




సురవరం సుధాకర్ రెడ్డి సేవలు అపూర్వమని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బంగారి రాజయ్య అన్నారు. మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ మండలంలోని కొర్రెముల సుప్రభాత్ టౌన్ షిప్‌లో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాజీ పార్లమెంటు సభ్యులు, మాజీ సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ బంగారి రాజయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు సురవరం సుధాకర్ రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తాను నమ్మిన సిద్ధాంతం కొరకు పాటుపడి ఇతర రాజకీయ పార్టీలతో అభిమానించబడిన గొప్ప వ్యక్తి సురవరం సుధాకర్ రెడ్డి అని అన్నారు. ఆయన దేశానికి చేసిన సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికార లాంఛనాలతో అంతిమ యాత్ర జరపడం గొప్ప విషయం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, కొట్టే మల్లయ్య, ఎం.రాజనర్సు, బంగారి మల్లయ్య, టి.శ్రీనివాస్, చుక్కల నర్సయ్య, ప్రతాప్ సింగ్, వెంకట్ రెడ్డి, సత్యనారాయణ, సర్జిత్ సింగ్, బాల్ రెడ్డి తదితర సింగరేణి విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు కలెక్టర్ చే ఘన సన్మానం

జూలపల్లి,ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ లో సోమవారం మధ్యాహ్నం నిర్వహించిన జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో జూలపల్లి మండల కేంద్రానికి చెందిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన ముగ్గురు ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఘనంగా సన్మానించారు.మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఎస్సీ కాలనీ ప్రధానోపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న నీరుకుల్ల అరుణకుమారి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తేలుకుంటలో స్కూల్ అసిస్టెంట్ తెలుగు భోదిస్తున్న ఎం. వ్యాస కృష్ణ,జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల జూలపల్లి లో స్కూల్ అసిస్టెంట్ గణిత ఉపాధ్యాయుడు టి. శ్రీకాంత్ రెడ్డిలు విద్యారంగంలో విశేష కృషి చేస్తున్నందున వీరి సేవలను గుర్తించిన జిల్లా విద్యాశాఖ ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నిక చేయగా సోమవారం రోజున కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా విద్యాధికారిణి మాధవి చేతుల మీదుగా సన్మానించారు.వీరి ఎన్నిక పట్ల మండల విద్యాధికారిణి సరస్వతి, ఉపాధ్యాయ సంఘ నాయకులు, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు.

## నాసిరకం విత్తనాలతో రైతుకుదేలు

కాల్వ శ్రీరాంపూర్ ,ప్రభాతవార్త:



నాసిరకం విత్తనాలతో రైతులు కుదేలు అవుతున్నారు అనేందుకు నిదర్శనం ఇది వివరాల్లోకి వెళితే మండలంలోని మల్యాల గ్రామ రైతు ఉల్లి సదయ్య అదే గ్రామానికి చెందిన మాధవి ఫెర్టిలైజర్ నందు పత్తి విత్తనాలు కొనుగోలు చేశారు తాను కౌలు రైతును రెండు ఎకరాల భూమిని తీసుకొని పత్తి పంట సాగు చేస్తూ ఉన్నాడు పత్తి పంట ఏపుగా పెరిగి పూతా ఖాతా లేకుండా ఉండడం తో గూడ కాయ బిందె ఏమీ లేక చెట్టు పెరిగిన తర్వాత చిన్నగా ముడుచుకపోయినట్లుగా ఆకులు చిన్నవిగా మారి మాడిపోతూ పంట మొత్తం తీవ్రంగా నష్టం వాటిల్లిందని బాధితుడు ఆవేదన చెందుతున్నాడు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం దగ్గరికి రైతు వెళ్లి రైతు ప్రశ్నించగా షాపు యజమాని 20 రూపాయల లాభం కోసం మాత్రమే అమ్ముకున్నాను కానీ ఇది నేను నా ఇంట్లో తయారు చేయలేదని రైతుకు సమాధానం ఇచ్చాడు ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి తిరుపతిరెడ్డి సోమవారం పత్తి పంటను పరిశీలించి నష్టపోయిన రైతుకు ఎకరానికి లక్ష రూపాయలు చొప్పున రెండు ఎకరాలకు రెండు లక్షల రూపాయలు నష్టపరిహారాన్ని చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వారితో పాటు పలువురు గ్రామస్తులు ఉన్నారు.

## ఛలో ప్రజా భవన్‌ను జయప్రదం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఈ నెల 12న సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జెఎసి ఆధ్వర్యంలో చేపట్టనున్న ఛలో ప్రజా భవన్‌ను జయప్రదం చేయాలని సిఐటియు అనుబంధ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి,జెఎసి రాష్ట్ర నాయకులు బి.మధు పిలుపునిచ్చారు.సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జెఎసి ఆధ్వర్యంలో ఆర్జీ 1లో కాంట్రాక్టు కార్మికుల సెక్షన్ల వద్ద సోమవారం కరపత్రాలను పంపిణీ చేస్తూ, వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని,లాభాల వాటా 20 వేలు ఇవ్వాలని, పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఛలో ప్రజాభవన్‌కు పిలుపు నిచ్చినట్లు తెలిపారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వేల్పుల కుమారస్వామి, సీఐటీయూ గోదావరిఖని పట్టణ కమిటీ కార్యదర్శి మేదరి సారయ్య, నాయకులు ఉపేందర్, వినోద, వసంత, శాంత, కాళీ, గోవింద్, రాజేశ్వర్, శివ, పాష, తిరుపతి, చిలకమ్మ, మంగ తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## అదరగొట్టిన బ్రూస్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:




కరీంనగర్ జిల్లాలో జరిగిన రాష్ట్రీయ ఆల్ స్టైల్ కుంగ్‌ఫూ,కరాటే ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్లో పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చెందిన బ్రూస్ మార్షల్‌ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు అదరగొట్టారు.కుంగ్‌ఫూ, కరాటే కటాస్ విభాగంలో మంతెన సహస్రన్ గోల్డ్ మెడల్ సాధించాడు. ట్రినిటీ విద్యా సంస్థల కరస్పాండెంట్ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా అతన్ని అభినందించారు.అలాగే సిహెచ్.శివపూర్ణేశ్వరీ సిల్వర్ మెడల్,సిహెచ్ అనన్య బ్రౌన్ మెడల్ సాధించారు.మెడల్స్ సాధించిన విద్యార్థులను గర్ల్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు అభినందించారు. అదేవిధంగా గంధం దీక్షిత్ సిల్వర్ మెడల్, గంధం వర్షిని గోల్డ్ మెడల్, మంతెన సాకేత్‌లను పెద్దపల్లి జిల్లా ఆల్ స్టైల్ కుంగ్ ఫూ గ్రాండ్ మాస్టర్ ఊదరి యాదగిరి అభినందించారు.

## రైతులకు సరిపడా యూరియా అందించాలని ధర్నా

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



రైతులకు సరిపడా యూరియా అందించాలని టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు.పెద్దపెల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున ధర్నాలో పాల్గొని రాజీవ్ రహదారి కూడా ర్యాలీ నిర్వహించి అనంతరం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా దాసరి మాట్లాడుతూ యూరియా దొరక్క రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని క్యూ లైన్ లో నిలబడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే యూరియా రైతులకు అందే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గంట రాములు, పారుపల్లి గుణపతి, సూర శ్యామ్, జూపల్లి సందీప్ రావు, తిరుపతి రెడ్డి, గొట్టం మహేష్, చంద్రమౌళి, బోయిని రాజమల్లు, అరుణ్, నారాయణ, వహీద్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 12న ఫ్యామిలీ డే వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 1లో పని చేస్తున్న ఉద్యోగులకు సంబంధించిన ఫ్యామిలీ డే వేడుకలను ఈ నెల 12న నిర్వహించడం జరుగుతుందని అధికార ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేడుకల సందర్భంగా సిఇఆర్ క్లబ్ సభ్యత్వం ఉన్న కుటుంబ సభ్యులకు గురువారం ఉదయం 10గంటలకు వివిధ ఆటల పోటీలను చేపట్టనున్నట్లు తెలిపారు. సభ్యత్వం గల ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు వేడుకలకు హాజరై విజయవంతం చేయాలని అన్నారు.

# ఉపాధ్యాయుడే మార్గదర్శకుడు

రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోంది

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో

ఉపాధ్యాయులది కీలకపాత్ర

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం




**గంగాధర,ప్రభాత వార్త:** గంగాధర మండలం మధురానగర్ లోని మైనార్టీ గురుకుల పాఠశాలలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడంలో ఉపాధ్యాయులది కీలక పాత్ర అని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గంగాధర మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో సోమవారం మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మండల స్థాయిలో ఎంపికైన 22 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందజేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కృషి చేస్తుందన్నారు. నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామన్నారు. ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పనిచేసే విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారి ఏనుగు ప్రభాకర్ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఫిజియోథెరపీతో ఆరోగ్యం మెరుగుపడుతుంది

మీనాక్షి క్రిటికల్ కేర్ వైద్య నిపుణులు డాక్టర్ రవికుమార్



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త,** ఫిజియోథెరపీ చేయించుకోవడం వలన ఆరోగ్యం మరింత మెరుగుపడుతుందని నగరంలోని మీనాక్షిమల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ క్రిటికల్ కేర్ వైద్య నిపుణులు డాక్టర్ రవికుమార్ అన్నారు ఈ మేరకు ఫిజియోథెరపీ దినోత్సవం సందర్భంగా ఫిజియోథెరపీ డాక్టర్ చంద్రకళ ఆధ్వర్యంలో శ్రీ మీనాక్షిఫిజియోథెరపీ ఆసుపత్రిలో నిర్వహించిన వేడుకలలో కేక్ కట్ చేసి సంబరాలను నిర్వహించుకున్న తర్వాత ఆయన మాట్లాడారు వైద్యులు వైద్యం అందించిన తర్వాత కొందరికి ఫిజియోథెరపీ సేవలు అవసరం ఉంటాయని వాటిని చేయించుకుంటేనే ఆరోగ్యం మరింత మెరుగుపడుతుందని మీనాక్షిలో అందించే సేవలను వినియోగించుకోవాలని సూచించారు శ్రీ మీనాక్షిఫిజియోథెరపీ లో ఫిజియోథెరపీ చేయించుకున్న చాలామంది ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మీనాక్షి ఆసుపత్రి ప్రముఖ వైద్య నిపుణులుడాక్టర్ పవన్ కుమార్ ఆర్థోవైద్యులు సుధీర్ సైకాలజిస్ట్ రవికుమార్ కార్డియాలజిస్ట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ జనరల్ సర్జన్ ఎల్ శ్రీనివాస్ డాక్టర్ సదానందం డాక్టర్ వైష్ణవి డాక్టర్ మహమ్మద్ ముదాసిర్ ఫిజియోథెరఫీ వైద్య నిపుణులు చంద్రకళ సురేష్ కల్పన రమేష్ మీనాక్షి ఆసుపత్రి ఇంచార్జ్ ఎడ్ల కిషోర్ మీనాక్షి ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఈఓ ఆకస్మిక తనిఖీలు

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం బీమేశ్వర సన్నిధిలో వసతి గృహాలను ఆలయ ఈఓ ఎల్.రమాదేవి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహాల పరిస్థితిని పరిశీలించి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతంగా ఉండేలా చూడాలని ఆలయన సిబ్బందికి సూచించారు. ఈఓ వెంట ఆలయ ఈఈ రాజేష్, డిఈ రఘునందన్, పర్యవేక్షకులు శ్రీకాంత్చార్యులు, సంబంధిత ఆలయ ఉద్యోగులున్నారు.

# వైద్య విద్యార్థుల హక్కుల పరిరక్షణనే ధ్యేయం

-నీట్ పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంజయ్య

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

వైద్య విద్యార్థుల హక్కుల పరిరక్షణనే ధ్యేయంగా పనిచేస్తామనినీట్



పేరెంట్స్ అసోసియేషన్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంజయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ నీట్ విద్యార్థులకు ఎంబీబీఎస్ సీట్లలో స్థానికత అంశం జి ఓ 33 అమలుపై ఉద్యమించి సాధించుకున్న నీట్ పేరెంట్స్ వైద్య విద్యార్థులకు అండగా నిలిచేందుకు రాష్ట్ర స్థాయి అసోసియేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా మల్లోజు సత్యనారాయణ చారి, ఉపాధ్యక్షులుగా బొడ్డుపల్లి అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా పొడి శెట్టి రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే జాయింట్ సెక్రెటరీలుగా డి.రఘుపతి, రాజు, చీఫ్ అడ్వైజర్ గా బీరెల్లి కమలాకర్ రావు, కోశాధికారిగా ఎం . శ్రీధర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎస్. భాస్కర్ రావు, కే. రవి కుమార్, పి. సుజాత, కార్యవర్గ సభ్యులుగా గడ్డం స్వప్న, పబ్బం మానస, కే నరహరి, టి. రత్న ప్రసాద్, నరేందర్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులు అంజయ్య మాట్లాడుతూ వైద్య విద్యార్థుల స్థానికత కు సంబంధించిన జీవో 33 గత ఏడాది పూర్తిస్థాయిలో అమలు కాకపోవడంతో 86 మంది తెలంగాణ స్థానికత కలిగిన విద్యార్థులు ఎంబిబిఎస్ లో సీట్లు కోల్పోయారని, ఈ ఏడాది కూడా మళ్లీ అదే విధంగా 459 మంది వైద్య సీట్లు కోల్పోవాల్సిన పరిస్థితి తలెత్తగా జీవో 33 ఖచ్చితంగా అమలు చేయాలని నీట్ పేరెంట్స్ అంతా కలిసి పలు ఉద్యమాలు చేపట్టి విజయవంతం అయ్యామన్నారు. తెలంగాణ స్థానికత సంబంధించి జీవో 33 అమలుపై సుప్రీంకోర్టు తీర్పు స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నామని, అలాగే తెలంగాణ ప్రభుత్వానికి కూడా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ నీట్ పేరెంట్స్ అసోసియేషన్ అనేది తెలంగాణ స్థానికత అంశంపై పోరాడమే కాకుండా, భవిష్యత్తులో వైద్య కళాశాలలో విద్యార్థులకు ఎలాంటి సమస్యలు వచ్చిన మనం స్పందించే విధంగా ఇదే అసోసియేషన్ ను కొనసాగించాలని నిర్ణయంతో రాష్ట్రస్థాయి నీట్ పేరెంట్ అసోసియేషన్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ర్యాగింగ్ లాంటి వివిధ వైద్య విద్యార్థుల సమస్యలపై పోరాటం జరపడంతో పాటు వైద్య విద్యార్థులకు సలహాలు సూచనలు అందజేస్తామని, మా విద్యార్థుల సమస్యలను ఇటు ఆందోళన కార్యక్రమాల ద్వారా కావచ్చు లేదా వినతి పత్రాలు ద్వారా కావచ్చు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. అలాగే రాష్ట్ర స్థాయి కమిటీతో పాటు ఉమ్మడి 10 జిల్లాల స్థాయిలో ఇన్చార్జిలను నియమించడం జరిగిందని వారు పేర్కొన్నారు.

# మొక్కలను తొలగిస్తున్న వ్యక్తిపై ప్రజావాణిలో మహిళా ఫిర్యాదు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల ఇందిరమ్మ అర్బన్ కాలనీలో కమలాకర్ అనే వ్యక్తిపై అదే కాలనికి చెందిన అప్సాన అనే మహిళ సోమవారం కలెక్టర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేసింది , అప్సానా అనే మహిళా ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన వివరాలు ఇలా ఉన్నాయి, ప్రజలను చైతన్య పరిచి అవేర్నెస్ తేవడానికి తాను కాలనీలో అక్కడక్కడ కొన్ని ఔషధ మొక్కలు నాటానని వీటిని అదే కాలనికీ చెందిన ఒక కిరాణా కొట్టు యజమాని తమ కిరాణా షాపుకు మొక్కలు అడ్డుగా వస్తున్నాయని అనవసరంగా మొక్కలను పీకి వేస్తున్నాడని ఆమె ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది, ఇంతే కాకుండా అనే వ్యక్తి కిరాణా కొట్టు నడిపించుకుంటూ అడ్డగోలు రేట్లకు వస్తువులను విక్రయిస్తున్నాడని ఇంతే కాకుండా ఎలాంటి లైసెన్స్ గాని పర్మిషన్ గాని లేకుండా అక్రమంగా మద్యం అమ్ముతున్నాడని ఇలా చేయడం వల్ల ఇక్కడ నివసిస్తున్న మాకు అనగా ముఖ్యంగా మహిళలకు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నామని ఆమె ఈ ఫిర్యాదులో పేర్కొంది, తక్షణమే దీనిపై విచారణ జరిపి సంబంధిత మున్సిపల్ అధికారుల పర్మిషన్ లేకుండా రోడ్డును ఆనుకొని నిర్మించిన చెడ్డను తొలగించి సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని అప్సాన ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది, ఆమె వెంట అర్బన్ కాలనికీ చెందిన మరి కొంతమంది మహిళలు తదితరులు ఉన్నారు,

# చొప్పదండి వార్త




## చివరి మడి వరకు సాగునీరు అందజేస్తాం

నారాయణపూర్ రిజర్వాయర్ కు ఎల్లంపల్లి నీటిని విడుదల చేసి,

చొప్పదండి నియోజకవర్గంలోని చెరువులను నింపుతాం

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర,ప్రభాత వార్త:** చొప్పదండి నియోజకవర్గం లోని చివరి మడి వరకు సాగునీరు అందజేస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది సరైన వర్షాలు కురవకపోవడంతో పంటలకు సాగునీరు అందుతుందో, లేదో అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, రైతులెవ్వరు ఆందోళనకు గురి కావద్దన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి నారాయణపూర్ రిజర్వాయర్ కు గోదావరి జలాలను విడుదల చేసి, అక్కడి నుండి చొప్పదండి నియోజకవర్గం లోని అన్ని చెరువులను నింపి సాగు సాగునీరు అందజేయాలని సంబంధిత శాఖ సిఈని కోరినట్లు తెలిపారు. సాగునీటి విడుదలకు సీఈ సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు, రైతులు ఇబ్బంది పడకుండా నిరంతరం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించిన మాల మహానాడు నాయకులు



**చొప్పదండి ప్రభాతవార్త,** జాతీయ మాల మహానాడు పిలుపుమేరకు చొప్పదండి నియోజకవర్గం మాల మహానాడు ఇన్చార్జి కొనమల్ల చంద్రయ్య ఆధ్వర్యంలో చొప్పదండి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడి చేశారు ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను చేయడాన్ని వాళ్ళ తీవ్రంగా వ్యతిరేకించారు జీవో నెంబర్ 99 ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు దానివల్ల రిజర్వేషన్ లోని మూడులో రోస్టర్ విధానంలో మాల సామాజిక వర్గంతో పాటు 25 కులాలకు అన్యాయం జరుగుతుందని ఆరోపించారు తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కాడ శంకర్ చొప్పదండినియోజకవర్గ ఇన్చార్జి కునమల్ల చంద్రయ్య మండల శాఖ అధ్యక్షులు పిట్ట మనోహర్ చొప్పదండి పట్టణ శాఖ మాల మహానాడు అధ్యక్షులు సంబోధి సునీల్ ఆర్నకొండ గ్రామ శాఖ అధ్యక్షులు శంకర్ గంగాధర అధ్యక్షులు తాళ్ల సురేష్ కాగిత రాజు రాజేష్ స్వామి తాళ్ల దిలీప్ అంజయ్య శ్రీనివాస్ గ్రామ అధ్యక్షులు కాటం శంకర్ అనంతుల శంకరయ్య కట్టెకుల లక్ష్మణ్ గొలుపెల్లి మోహన్, కడారి శంకర్ అనంతుల నరేష్ రావణ్ రాకేష్ మనోహర్ లతోపాటు నియోజకవర్గం లోని అన్ని మండలాల నుంచి నాయకులు పాల్గొన్నారు

## బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మ్యాదరి అశోక్ని సన్మానించిన భారత్ సురక్ష సమితి నాయకులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

భరత్ సురక్ష సమితి అధ్వర్యంలో సోమవారం మార్కండేయ టెంపుల్ లో నూతన భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మ్యాదరి అశోక్ ఎంపిక కావడం పట్ల భారత్ సురక్ష సమిత్ నాయకులూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మ్యాదరి అశోక్ నీ శాలువాలతో సత్కరించారు. అలాగే పద్మశాలి సంఘం నూతన అద్యక్షులు జి ఆర్ గంగాధర్ ,ప్రధాన కార్యదర్శి గదాసు రాజేందర్ ని కూడా సన్మానించారు.. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసీఎస్ రాజు ,జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కషినాధం ,మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి ,చిట్ల గంగాధర్ , జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్ ,నరెందుల శ్రీనివాస్,ఎడమల వెంకన్న ,వేముల దేవరజం ,బండారి మల్లికార్జున్ ,బశెట్టి ప్రభాకర్ ,బండి సత్యనారాయణ ,బొందుకురి శ్రీనివాస్ ,కృష్ణ ,గొల్లపల్లి సత్యనారాయణ గౌడ్ ,మహేష్ ,రాజేందర్ ,కొత్తకొండ బలాన్న ,సిరిపురం గంగారం , ఎల్ఐసి వీరన్న,తునికి అంజన్న తదితరులు పాల్గొన్నారు .

# అగ్రహారం ప్రధాన రహదారిపై విద్యార్థుల రాస్తారోకో

**-ధర్నా చేస్తున్న విద్యార్థులను**

**అదుపులోకి తీసుకున్న పోలీసులు**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ అర్బన్ మండలం అగ్రహారంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జేఎన్టీయూ యాజమాన్యానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకోవడం రెండు కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులు తరగతి గదులను తమ కంటే తమకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ వేములవాడ సిరిసిల్ల ప్రధాన రహదారిపై రాస్తా రోకో దిగారుసిరిసిల్ల జేఎన్టీయూ విద్యార్థులు తమ సమస్యలు పరిష్కారం చేయాలని సిరిసిల్ల కరీంనగర్ ప్రధాన రహదారి పై ధర్నా చేపట్టారు. విద్యార్థులకు మద్దతుగా ఎబివిపి, బిఆర్ఎస్వి నాయకులు మద్దతు తెలిపారు. పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ తరలించారు.వేములవాడ అగ్రహారం డిగ్రీ కాలేజీలో తాత్కాలికంగా కొనసాగుతున్న జేఎన్టీయూ కళాశాల తరగతి గదులకు, ల్యాబ్స్, మరుగుదొడ్లకు తాళం వేశారంటూ విద్యార్థులు ఆందోళన, రాస్తారోకో చేపట్టారు. జేఎన్టీయూ విద్యార్థులకు ప్రవేశం లేదని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నోటీసులు అతికించి గేటుకు తాళం వేయడంతో, మూడు రోజులుగా ఆందోళనలు జరుగుతున్నాయి. దీంతో దాదాపు 1100 పైగా విద్యార్థులు ఏం చేయాలో అర్థం కాక ఆందోళన చెందుతున్నారు. అయితే ఈ వ్యవహారంపై కలెక్టరేట్ వరకు కాలినడకన వెళ్లి ఫిర్యాదు చేశామని, అయినా కూడా సమస్య పరిష్కారం కాలేదని విద్యార్థులు వాపోయారు. ప్రభుత్వం విద్యార్థుల చదువులతో చెలగాటం ఆడుతుందని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వివరణ కోరగా జేఎన్టీయూ కళాశాల అద్దె చెల్లించాలని నిబంధన ఉందని, ఈ విషయాన్ని ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. జేఎన్టీయూ విద్యార్థులు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల చదువులతో చెలగాటం ఆడుతుందన్నారు.వెంటనే జేఎన్టీయూ కు క్యాంపస్ పర్మినెంట్ బిల్డింగ్ నిర్మించాలని డిమాండ్ చేశారు.

---

# కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే రైతులకు ఇన్ని ఇష్టాలు

**- ఎన్ని దశల్లో రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తారో చెప్పాలి**

**- బిఆర్ఎస్ వేములవాడ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మీనర్సింహ రావు**

వేములవాడ, ప్రభాతవార్త:



గత పదేళ్లలో ఎన్నడూ యూరియా కొరత లేదని... కాంగ్రెస్ వచ్చాకే రైతులకు ఇన్ని కష్టాలు వచ్చాయని బిఆర్ఎస్ వేములవాడ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మీనర్సింహ రావు అన్నారు. వేములవాడలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల మీద ఎలాంటి శ్రద్ధ లేదన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఓ వైపు అసలు యూరియా కొరత లేదంటూనే, మరో వైపు వ్యవసాయ శాఖ మంత్రి 9 లక్షల మెట్రిక్ టన్నులు తెలంగాణకు రావాల్సి ఉండగా, కేవలం 5లక్షల మెట్రిక్ టన్నులు వచ్చాయని చెప్తున్నారని అన్నారు. సిఎం, మంత్రులు అసలు ఏం మాట్లాడుతున్నారో అవగాహన లేకపోవడం విడ్డూరమన్నారు. వేములవాడలో ఎరువుల కోసం రైతులు ఉదయం 6 గంటలకు వచ్చి వాళ్లు పెద్ద లైన్ కట్టి సాయంత్రం 6గంటల వరకు ఉన్న ఒక బస్తా కూడా దొరకకపోవడంతో చివరకు రోడ్డుపై ధర్నా చేసే పరిస్థితి వచ్చిందన్నారు. రైతన్నల మీద కేసులు పెడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. తమకేం కేసులు కొత్త కాదని, రైతుల పక్షాన నిలబడి తీరుతామని అన్నారు. వేములవాడ ఆలయ అభివృద్ధి, రోడ్డు వెడల్పులో ఎవరైతే కోల్పోతున్నారో ఒక్క రోజు సమయం అడిగినా ఇవ్వలేదని, కనీసం వారి సామాన్లు తీసుకుంటామని చెప్పినా కూడా ఇవ్వాల రెండు నెలలు కావాల్సి వస్తుందని, ఇంకా అక్కడక్కడ మట్టిని ఎత్తుకుండా కక్షపూరితంగా వ్యవహరిస్తున్నందుకు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పని తీరును ఎండగట్టామని అన్నారు. వేములవాడ రాజన్న ఆలయాన్ని దసరాకు మూసివేసి చిరు వ్యాపారుల పొట్ట కొట్టద్దని, రాజన్న ఆలయాన్ని ఎన్ని దశల వారీగా అభివృద్ధి చేస్తారో చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ గురించి కాంగ్రెస్‌కు నాలెడ్జ్ లేదని, కాళేశ్వరం అంటే ఏంటో తెలుసుకోవాల్సిన అవసరం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు ఉందని అన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి,పొలాస నరేందర్, తీగల రవీందర్ గౌడ్, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, మాజీ కౌన్సెలర్లు మారం కుమార్, నిమ్మశెట్టి విజయ్, నరాల శేఖర్, గోలి మహేష్, జోగిని శంకర్ నాయకులున్నారు.

---

# విద్యార్థులపై పోలీసుల దౌర్జన్యాన్ని ఖండిస్తున్నాం

**- న్యాయమైన డిమాండ్లను వెంటనే తీర్చాలి**

**- బిఆర్ఎస్ వేములవాడ ఇన్‌ఛార్జి చల్మెడ**

వేములవాడ, ప్రభాతవార్త.



జెఎన్‌టియు విద్యార్థులపై పోలీసులు దౌర్జన్యం చేస్తున్నారని బిఆర్ఎస్ వేములవాడ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మీనర్సింహ రావు తీవ్రంగా ఖండించారు. సోమవారం జెఎన్‌టియుసి విద్యార్థులు తమ డిమాండ్ల సాధనకై ధర్నా, రాస్తారోకో చేయడంతో వారిని పోలీసులు అడ్డుకొని పోలీస్ స్టేషన్‌కు తరించారు. విషయం తెలుసుకున్న చల్మెడ లక్ష్మీనర్సింహ రావు పోలీస్ స్టేషన్‌లో ఉన్న విద్యార్థుల వద్దకు చేరుకొని వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలలో బిఆర్ఎస్ రపభుత్వ హయాంలో మాజీ మంత్రి కెటిఆర్ సిరిసిల్లలో జెఎన్‌టియు యూనివర్సిటీ ఉండాలని, మండపల్లిలో 20 ఎకరాల స్థలాన్ని చూసి సుమారు 450 కోట్ల రూపాయలతో జెఎన్‌టియు యూనివర్సిటీ పనులు ప్రారంభిస్తామని జీవో విడుదల చేశారని, కానీ ప్రభుత్వం మారిన తరుణంలో ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కనీసం వారికి తరగతి గదులు, హాస్టల్, ఉపాధ్యాయులను ఏర్పాటు చేయడంలో విఫలమైందన్నారు. వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే తీర్చాలని అధికారులను, వైస్ ప్రిన్సిపల్‌ను, కలెక్టర్ విద్యార్థులు కోరినప్పటికీవారు పట్టించుకోకపోవడంతో ఆందోళనకు దిగారని, దీంతో పోలీస్ స్టేషన్‌కు తరలించి నిర్బంధించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. వెంటనే సిఎం నిధులను విడుదల చేసి భవనాన్ని నిర్మించేందుకు శంకుస్థాపన చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు విద్యార్థులను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, సీనియర్ నాయకులు పోలాస నరేందర్, మాజీ కౌన్సెలర్లు నిమ్మచెట్టి విజయ్, నరాల శేఖర్, గోలి మహేష్, మండల అధ్యక్షుడు గోస్కుల రవి, వాసాల శ్రీనివాస్, వెంకట్ రెడ్డి తదితరులున్నారు.

---

# వేములవాడ వార్త

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



చందుర్తి సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:

మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను చందుర్తి మండల విద్యావనరుల కేంద్రంలో సోమవారం ఘనంగా సన్మానించారు మండల తాహాసిల్దార్ శ్రీనివాస్ మండల పరిషత్ అభివృద్ధి రాధ చేతుల మీదుగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలని విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చవలసిన బాధ్యత ఉపాధ్యాయులదేన్నారు, ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వినయ్ కుమార్ ఉపాధ్యాయ సంఘ భాద్యులు కట్కూరి ముఖేష్, తాటికొండ సంజీవ్,ఎడ్ల కిషన్, లక్ష్మీనారాయణ,పుప్పాల శ్రీనివాస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి,మంత్రి, ప్రభుత్వ విప్ చిత్రపటానికి పాలాభిషేకం

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మంజల పరిధిలోని కుక్కల గండి తండాకు 4 కోట్ల 57 లక్షల నిధులతో బిటి రోడ్డు మంజూరు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా తండా ప్రజలు మాట్లాడుతూ వర్షాకాలంలో తమ తండా నుండి రుద్రంగి కి రావాలంటే ఇబ్బందిగా ఉండేదని అలాగే రహదారి బాగలేకపోవడంతో అంబులెన్స్ రావడానికి కూడా వీలుండేది కాదని అన్నారు.గత ప్రభుత్వాలు తమ తండాకు రోడ్డు వేయడం మార్చిన మా రుద్రంగి ముద్దుబిడ్డ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాత్రం అడుగగానే నాలుగుకోట్ల రూపాయలతో రోడ్డు వేయించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ రోడ్డు వల్ల గీతా కార్మికులకు, గంగపుత్రులకు, రైతులకు, మేలు జరుగుతుందని పాలాభిషేకం చేసినట్టు తెలిపారు. వందల కోట్ల రూపాయలతో రుద్రంగి మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే ను బిఆరెస్, బిజెపి పార్టీ నాయకులు విమర్శించటం వారి మూర్ఖత్వమని నిదర్శనమని అన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం మానుకొని రుద్రంగి అభివృద్ధిలో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మెన్ చెలుకల తిరుపతి, మాజీ జెడ్పీటీసి గట్ల మీనయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి, నాయకులు తర్రె మనోహర్, గడ్డం శ్రీనివాస్, గండి నారాయణ, ఎర్రం గంగనర్సయ్య, తర్రె లింగం, పిడుగు లచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సేవాసమితి కార్యక్రమాలను విజయవంతం చేయండి

**ఆర్జీ3 సేవా అధ్యక్షురాలు**

**రామగిరి , ప్రభాతవార్త:**

రామగుండం3,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో సింగరేణి సేవా సమితి ద్వారా 202526 ఆర్థిక సంవత్సరానికి గాను నిర్వహించే వివిధ రకాల కార్యక్రమాలను విజయవంతం చేయాలని రామగుండం3 ఏరియా సేవా అధ్యక్షురాలు ఎన్.అలివేణి సుధాకరరావు అన్నారు. సోమవారం సెంటినరీ కాలనీలోని సేవా భవనం నందు సేవా సభ్యులతో జరిగిన సమీక్ష సమావేశానికి రామగుండం3 ఏరియా సేవా అధ్యక్షురాలు ఎన్.అలివేణి సుధాకరరావు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గత సంవత్సరం సెంటినరీ కాలనీ, పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతకు వివిధ వృత్తి శిక్షణ కోర్సులలో శిక్షణ ఇప్పించడం జరిగినదని, వారికి సెప్టెంబరు 12వ తేదీన (శుక్రవారం) స్థానిక కమ్యూనిటీ హాల్ నందు తెలంగాణ ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయ హైదరాబాద్ వారు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.గత సంవత్సరం వివిధ కోర్సులలో శిక్షణ



పొందిన అభ్యర్థులు అందరూ హాజరుకావాలని, అలాగే ఈ సంవత్సరం కూడా సింగరేణి సేవా సమితి ద్వారా ఉద్యోగుల కుటుంబ సభ్యులకు, పరిసర ప్రాంతాల నిరుద్యోగ మహిళలకు వివిధ రకాల ఉచిత ఉపాధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి కార్యక్రమాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో హాజరైన సేవా సభ్యులు సేవా కార్యదర్శిగా ఆర్.ఉమాదేవి, సంయుక్త కార్యదర్శి గా బి.అరుణ లను ఎన్నుకోన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివైపిఎం వి.సునీల్ ప్రసాద్, కోఆర్డినేటింగ్ ఆఫీసర్ పి.రాజేశం, మాజీ సేవా కార్యదర్శి కె.మల్లేశ్వరి లతోపాటు ఇతర సేవా సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# మంథని వార్త



## ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

**రామగిరి , ప్రభాతవార్త:**



పెద్దపల్లి జిల్లా కేంద్రం లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు 2025 లలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన కృష్ణవేణి టాలెంట్ స్కూల్, హిల్‌పోర్ట్ హై స్కూల్, సాయి ప్రగతి విద్యానికేతన్ పాఠశాలల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతిరెడ్డి ని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, జిల్లా విద్యాధికారి మాధవి లు శాలువాతో సత్కరించి, మెమెంటో అందించారు.జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా చందుపట్ల తిరుపతి రెడ్డి ఎన్నిక పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ బర్ల శ్రీనివాస్, డైరెక్టర్స్ శ్రీధర్ బాబు, రంజిత్ రెడ్డి, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## దళితులకు న్యాయం చేయాలని కలెక్టర్‌కు వినతి

**ముత్తారం, ప్రభాతవార్త:**



ముత్తారం మండలం ఖమ్మంపల్లి పంచాయతీ పరిధి రెవెన్యూ శివారులో 617 సర్వే నెంబర్‌లో అసైన్‌మెంట్ పట్టాలు కలిగి ఉన్న అర్హులను గుర్తించి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షకు ఖమ్మంపల్లి దళితులు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. గత మూడు రోజుల క్రితం 617 సర్వే నెంబర్‌లో రెవెన్యూ అధికారులు ఎలాంటి సమాచారం లేకుండా, నోటీసులు ఇవ్వకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారని, దీనిపై కలెక్టర్ స్పందించి,న్యాయం చేయాలని వినతి అందజేసినట్లు తెలిపారు. సానుకూలం గా స్పందించిన కలెక్టర్ పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి న్యాయం చేస్తానని తెలిపినట్లు దళితులు చెప్పారు. ఈ కార్యక్రమంలో మంథని రమేష్‌తోపాటు పలువురు దళితులున్నారు.

## మంథని పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన సీపీ అంబర్ కిషోర్ ఝా


**మంథని,ప్రభాతవార్త:**



రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సోమవారం మంథని పోలీస్‌స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిష నర్ స్టేషన్ పరిసరాలను పరిశీలిమచడంతో పాటు, స్టేషన్ భౌగోళిక పరిస్థితులు,సిబ్బంది పనీతీరు,స్టేషన్ పరిధిలో అధికంగా నమోదయ్యే కేసుల వివరాలతో పాటు, గ్రామాల వివరాలను పోలీస్ కమిషనర్ సంబంధిత స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ సిబ్బందితో మాట్లాడి రికార్డ్ లను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పెండింగ్ కేసులపై సీపీ ఆరా తీయడంతో పాటు నేరాల నియంత్రణ కు తీసుకుంటున్న చర్యలను సీఐ రాజు,ఎస్ఐ రమేష్ ని అడిగి తెలుసుకొన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలను సందర్శించాలని,గోదావరి పరివాహక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు.

## రహదారిపై పడ్డ బుంగను పుడ్చేయండి

**మానకొండూర్, ప్రభాతవార్త:**



మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ప్రధానరోడ్లు, కాల్వర్టులు దెబ్బతిన్న విషయం తెలిసిందే. మానకొండూర్ నుండి వేగురుపల్లికి వెళ్లే ప్రధాన రహదారి అయిన వెల్ది లక్ష్మీపూర్ గ్రామాల సరిహద్దులో గల కాల్వర్టు లపై బుంగ పడి వాహనదారులు, ప్రయాణికులకు రాకపోకలకు ప్రమాదంగా మారిందని ఆర్ అండ్ బి అధికారులకు పలుమార్లు గ్రామాల ప్రజలు విన్నవించిన పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. భారీ వర్షాల కు రహదారిపై పెద్ద పెద్ద గుంతలు పడి గుంతల రోడ్లపై ప్రయాణించా లంటే పలు గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భారీ వర్షాలు కురిసి 15 రోజులు గడుస్తున్న సంబంధిత అధికారులు రోడ్డుపై పడ్డ బుంగను మరమ్మత్తులు చేపట్టడం లేదన్నారు. ప్రమాదంగా మారిన బుంగ నుండి రక్షించే విధంగా స్థానికులు కర్రలతో సూచిక ఏర్పరిచారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కల్వర్టు పై పడ్డ బుంగను మరమ్మతులు చేపట్టాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## మాలలను అణిచివేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**ముందస్తు అరెస్టు చేయడం అప్రజాస్వామికం**

**జాతీయ మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక ఆంజనేయులు**

**తిమ్మాపూర్, ప్రభాతవార్త:**

జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ముట్టడి ఉన్నందున ముందస్తుగా మాలలను పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్య అని జాతీయ మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక ఆంజనేయులు అన్నారు.. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణలో భాగంగా ప్రభుత్వం ఖరారు చేసిన రోస్టర్ పాయింట్లలో మాలలాకు,వాటి అనుబంధ కులాలకు అన్యాయం జరుగుతుందని. జీవో 99ను సవరించి రోస్టర్ పాయింట్ 22 నుండి16 తగ్గించాలని,కాంగ్రెస్ ప్రభుత్వం మాలలకు అన్యాయం చేసిందని, రోస్టర్ విధానాన్ని సవరించకుంటే రాబోయే కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్తామని, మాలలను అన్ని రకాలుగా అణచివేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంనికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాలలు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.. అరెస్ట్ఐన వారి లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక ఆంజనేయులు,నియోజకవర్గ ఇన్చార్జి లింగం కుమార్, తిమ్మాపూర్ మండల అధ్యక్షులు ఎలుక రాజు, గూడ కమలాకర్, కర్ర మణికంఠ, దొంత కనుకయ్య,తదితరులను అరెస్ట్ చేశారు.. అరెస్ట్ చేసిన వారికి మద్దతుగా సిపిఐ రాష్ట్ర నాయకులు మర్రి వెంకటస్వామి సంఘీభావం తెలిపారు జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కాడే శంకర్ ఆధ్వర్యంలో బివీ ఓ 99 ను సవరించి మాలలకు న్యాయం చేయాలని మానకొండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో తన సహాయకుడు కు వినతిపత్రం అందజేయడం జరిగింది.. రాష్ట్ర నాయకులు దామర సత్యం, మామిడి అనిల్ కుమార్, బాబు కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల క్రీడల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ప్రభుత్వం

**మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న**

**మంథని,ప్రభాతవార్త:**




పాఠశాలల క్రీడల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న అన్నారు. సోమవారం ప్రభుత్వ హై స్కూల్ మైదానంలో మంథని డివిజన్ ఎస్ జి ఎఫ్ క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు రాణించాలని ఆయన అన్నారు. రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పాఠశాల క్రీడల కోసం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలను ఆయన కల్పిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మంథని మాజీ సర్పంచ్ ఒడ్నల శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ రావికంటి సతీష్, మంథని ఎంఈఓ లక్ష్మి, ఎస్ జి ఎఫ్ జిల్లా సెక్రెటరీ కొమురోజు శ్రీనివాస్ తో పాటు పలువురు అధికారులు, పీడీలు విద్యార్థులు పాల్గొన్నారు.



# మండల ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**ఎండపల్లి, ప్రభాతవార్త:**

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం ఎండపల్లి మండల కేంద్రంలో ,మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ 26 మంది మండల ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేసి ఘనంగా సన్మానించడం జరిగింది,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అందరూ బాగా కృషి చేసి ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల చేరికలు గణనీయంగా పెంచినందుకు ఉపాధ్యాయులను మండల విద్యాధికారి అభినందించారు, అలాగే విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు,కాగా మండలంలోని వివిధ పాఠ శాలకు చెందిన ఉపాధ్యాయులు మండల,జిల్లా ఉత్తమ ఉపాధ్యా యులుగా అవార్డు పొందడం పట్ల, పలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు,అమ్మ ఆదర్శ కమిటీల సభ్యులు విద్యార్థుల తల్లిదం డ్రులు, విద్యాభి మానులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందిస్తున్నారు.

# నృసింహాలయంలో ప్రత్యేక పూజలు



**ధర్మపురి, ప్రభాతవార్త:**

ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీ మ్నరసింహస్వామి దేవాలయంలో సోమవారం అర్చకులు, వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రగ్రహణం సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం దేవాలయాన్ని మూసివేయగా, సోమ వారం ఆలయంలో ఉదయం 6. గం.కు సంప్రోక్షణ, చంద్రగ్రహణ శాంతి హోమం, పూర్ణాహుతి, అభిషేకం, హారతి, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.పూజల అనంతరం భక్తులు దర్శించుకునే అవకాశం ఉండడంతో స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకోవడంతో దేవాల యంలో భక్తుల రద్దీ పెరిగింది.

# ఓటర్ జాబితా అభ్యంతరాలపై పార్టీ నాయకులతో సమావేశం



**పెగడపల్లి, ప్రభాతవార్త:**

మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఎంపీటీసీ, జెడ్ పి టి సి స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఓటర్ జాబితా, పోలింగ్ స్టేషన్‌ల అభ్యంతరాలపై రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లా డుతూ ఓటర్ జాబితాలో, పోలింగ్ స్టేషన్లలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని ఆయా రాజకీయ పార్టీ నాయకులకు సూచించారు.ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, ప్రధాన కార్యదర్శి చాట్ల విజయ్ భాస్కర్, బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు లోకమల్లారెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు మోహన్ రెడ్డి, సిపిఐ మండల అధ్యక్షులు ఇరుగు రాళ్ల భూమేశ్వర్, బీఎస్పీ మండల అధ్యక్షులు కొత్తూరు శంకర్,స్థానిక నాయకులు తోడేటి గట్టయ్య,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ



**గొల్లపల్లి, ప్రభాతవార్త:**

మండలంలోని ఇస్రాజ్పల్లి గ్రామంలో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, ఏ ఎం సి చైర్మన్ భీమ సంతోష్ నాయకుల తో కలిసి సోమవారం పంపిణీ చేశారు. గ్రామానికి 20 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరవగా మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు . అనంతరం ముగ్గు పోసి భూమి పూజ చేసి టెంకాయలు కొట్టి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు . నిర్మాణ ప్రక్రియను బట్టి బిల్లులు నేరుగా వారి ఖాతాలలో జమ చేస్తారని తొందరగా నిర్మాణం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. మంజూరు కాని వారు ఆందోళన చెందవద్దని అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందించే విధంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి,మాజీ సర్పంచులు గంగాధర్ ,పురంశెట్టి వెంకటేశం, మాజీ ఉపసర్పంచ్ కొండా వెంకటేష్ గౌడ్, నాయకులు బైరం రవీందర్, ఒర్సుల లచ్చన్న, సాన రవీందర్, ఒర్సుల రవి, జలిగామ నరేష్, రాజు, లింగంపల్లి భూమయ్య, అందె సత్యనారాయణ, శ్రీరాముల మల్లన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ తీగలకు అల్లుకున్న తీగ

## -పొంచి ఉన్న ప్రమాదం

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని రాపల్లి రోడ్డులో గల జూనియర్ కళాశాల వద్ద విద్యుత్ తీగల కు పిచ్చి మొక్కల తీగ అల్లుకొని ప్రమాద కరంగా మారింది.విద్యుత్ తీగలకు పిచ్చి మొక్కల తీగ అల్లుకోవటంతో దాని ద్వారా విద్యుత్ ప్రవహించి ప్రమాదం జరిగే అవకాశముందని కాలేజీ విద్యారులు,వాహనదారులు బయపడుతున్నారు. వర్షా కాలం లో వర్షాలు కురుస్తున్నందున తీగల ద్వారా విద్యుత్ ప్రవహించే అవకాశం ఉంది చాలా రోజులుగా విద్యుత్ తీగలపై పిచ్చి మొక్కల తీగ చుట్టుకొని ఉన్నది విద్యుత్ సిబ్బంది దానిని చూసినా తొలగించకపోవటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని బయపడుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదం జరగకముందే ముందు జాగ్రత్త చర్యగా తీగను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

# మిల్క్ పార్లర్‌ను ప్రారంభించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండల కేంద్రంలో సోమవారం అదే గ్రామానికి చెందిన బిజెపి మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ ఏర్పాటు చేసిన ప్రియ మిల్క్ పార్లర్ ను జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి ప్రారంభించాడు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు పాలు, పాల తో తయారైన ఉత్పత్తులు అందుబాటులో ఉంచాలనేది ఆలోచన మంచిదన్నారు. గత 20 సంవత్సరాల నుండి కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో సేవలందిస్తూ ప్రియా మిల్క్ పార్లర్ ప్రతి పల్లెల్లో విస్తరించాలని కోరాడు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నీల కుమార స్వామి, ప్రియ సేల్స్ మేనేజర్ నర్సింగ రావు, మాజీ జెడ్పీటీసీ ప్రభాకర్, మాజీ సర్పంచ్ గంగాడి తిరుపతి రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి రాయ్‌శెట్టి లత శ్రీనివాస్, బిజెపి నేతలు నరసింహ రాజు, ఆదిరెడ్డి సమ్మిరెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.



ధర్మపురి వార్త

# ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనది

## -మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులు ప్రధానం



**బుగ్గారం ప్రభాతవార్త:**

జగిత్యాల జిల్లా బుగ్గారం బుగ్గారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఉపాధ్యాయ వృత్తి మహో న్నతమైనదని మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో భాగంగా సోమవారం బుగ్గారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులను అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడాలని సూచించారు. అనంతరం మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువా కప్పి, ప్రశంసా పత్రాలు జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు మోహన్ రెడ్డి, వెలుగొండ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు రొట్టె శ్రీనివాస్, ప్రకాష్, లచయ్య, సుధాకర్, కొమురయ్య, సి ఆర్ పి పురు షోత్తం, అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**ఎండపల్లి, ప్రభాతవార్త:**

పన్నుల తగ్గింపునకు హర్షిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.మండలంలోని రాజారాంపల్లి స్వామి వివేకానంద విగ్రహం వద్ద భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జీఎస్టీ తగ్గించడాన్ని హర్షిస్తూ ప్రధాని మోదీ చిత్రపటానికి సోమవారం పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు, ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త రావు హన్మంత రావు, కొమ్ము రాంబాబు యాదవ్ మాట్లాడుతూ, ప్రధాని మోదీ పేద, బడుగు, బలహీన, మధ్య తరగతి వర్గాల ప్రజలకు న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో ఎలక్ట్రానిక్ వస్తువులు, నిత్యవసరాలు, బీమా, వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్లు వంటి వాటిపై జీఎస్టీ తగ్గించడం అలాగే,నిత్యావసర సరుకులు,ఆహార పదార్థాల పైనా భారీగా పన్ను రేట్లు తగ్గించి సాధారణ ప్రజలపై పన్ను భారాన్ని తగ్గించి, ప్రధాని మోదీ పండుగ కానుక ఇస్తే దీనివల్ల దేశం నష్టపోతోంది అని కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రం పొంతన లేని మాటలు మాట్లా డడం విడ్డూరంగా ఉందనిన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఎండపల్లి మండల ప్రధాన కార్యదర్శి పొన్నం నరేష్ గౌడ్, ఉపాధ్యక్షులు గోపినవేణి గంగాచలం యాదవ్, వ్యాల్ల పున్నం రెడ్డి, మండల కార్యదర్శి మామిడిపల్లి రమేష్ శాలివాహన, ఎనగంటి రమేష్ యాదవ్, ఓబీసీ మోర్చ ఎండపల్లి మండల అధ్యక్షుడు అమరగొండ దివాకర్ గౌడ్, ఎండపల్లి మండల బీజే వైఎం అధ్యక్షుడు జక్కుల సాగర్ యాదవ్,ఎస్సీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం రమేష్ భూత్ అధ్యక్షుడు గంధం నారాయణ, బీజేపీ కార్యకర్తలు వడుకాపురం ప్రశాంత్, కాశ నరేష్ విశ్వకర్మ, నాయకులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

### జిల్లా ఎస్పీ మహేష్ బి గితే

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష ్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 23 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# ఒలింపిక్స్ పతకం సాధించేలా చికితకు శిక్షణ అందించేందుకు సహకారం

### హామీ ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఒలింపిక్స్ పతకం సాధించేలా తానిపర్తి చికితకు ప్రభుత్వం తరుపున పూర్తి శిక్షణ అందించేందుకు అన్ని రకాలుగా సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. పెద్దపల్లి నియోజకవర్గం ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన తానిపర్తి చికిత కెనడాలో జరిగిన మహిళా ఆర్చరీ 25 యూత్ వరల్డ్ ఆర్చరీ ఛాంపియన్ షిప్‌లో భారతదేశం తరపున బంగారు పతకం గెలుచుకున్న తొలి మహిళాగా రికార్డు సృష్టించింది. ఈ మేరకు సోమవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసంలో సిఎం రేవంత్‌రెడ్డిని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తానిపర్తి చికితను సిఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు, స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేన రెడ్డి,కరీంనగర్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ వెలిచల రాజేందర్ రావు తదితరులున్నారు.

# అభివృద్ధి పనులపై పిసిసి అధ్యక్షునికి విన్నవించిన కాంగ్రెస్ నేత దొంత

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ సాధారణ ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రజానికానికి ఇచ్చిన హామీలను గత రెండు సంవత్సరాలుగా అమలు చేస్తున్న తీరుతో కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల్లో పెరుగుతున్న ఆధారణ పార్టీ బలోపేతంపై ఐదు మండలాలకు చెందిన సమగ్ర నివేదికను సోమవారం రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌కు మాజీ తెలంగాణ రాష్ట్ర తిరుమల తిరుపతి దేవస్థాన సందానకర్త, ఎస్సి సెల్ కాంగ్రెస్ సీనియర్ నేత దొంత రమేష్ వివరించారు. అంతకుముందే రాష్ట్ర పిసిసి అధ్యక్ష పగ్గాలు చేపట్టి దిగ్విజయంగా సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా మహేష్‌కుమార్‌గౌడ్‌ను కాంగ్రెస్ నేత దొంత రమేష్ ఘనంగా కండువాతో సత్కరించి, పుష్పగుచ్చాలు అందజేసారు. అనంతరం నియోజకవర్గంలో జరుగుతున్న ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిధిలో మండలాల వారిగా అభివృద్ధి నివేదికను అందజేసారు. నియోజకవర్గంలో ఎన్నికల జరిగిన నాటికి ఇప్పటికి ఉన్న పరిస్థితులను రమేష్ పిసిసి అధ్యక్షునికి సవినయంగా వివరించారు. నియోజకవర్గంలో బిఆర్‌ఎస్, బిజెపి పార్టీల నేతల అంతర్గత పోరుతో ఆ పార్టీలు సమస్య వలయంలో కూరుకు పోయాయని, నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు సారధ్యంలో అందరం సమిష్టిగా ప్రజాసంక్షేమ పథకాలను నియోజకవర్గంలోని అర్హులైన అన్ని వర్గాల ప్రజలకు రానున్న మూడు సంవత్సరాల కాలం ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా చూస్తున్నామని, రానున్న రోజుల్లో హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని దొంత రమేష్ మహేష్‌కుమార్‌గౌడ్‌కు విన్నవించారు. నియోజకవర్గంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొన్ని సమస్యలను నా దృష్టికి తీసుకువచ్చారని, వారిలో మరింత భరోసా నింపే బాధ్యత కాంగ్రెస్ పెద్దలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని రమేష్ పిసిసి అధ్యక్షునికి వివరించారు. గడిచిన రెండు సంవత్సరాల కాలంలో నియోజకవర్గంలో ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలు సన్నబియ్యం, రైతు రుణమాఫీ, పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు, 200యూనిట్ల ఉచిత విద్యుత్, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, సమర్ధవంతంగా అందజేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి అన్ని వర్గాల ప్రజల సంపూర్ణ మద్దతు అండగా నిలిచిందని రమేష్ వివరించారు. నియోజకవర్గ తీరుతెన్నులపై సంపూర్ణ నివేదిక తీసుకున్న పిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడిగా, కార్యకర్తగా సమన్వయంతో పనిచేస్తున్న రమేష్ మరింత పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రానున్న రోజుల్లో మంచి మీకు భవిష్యత్తు ఉంటుందని పిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ దొంత రమేష్‌కు అభయం ఇచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అందరు కలిసి సమిష్టిగా పనిచేయాలని, సంపూర్ణ విజయం సాదించాలని ఆయన పార్టీ నేతలకు, కార్యకర్తలకు సూచించారు.

# తరగతి గదుల్లో టీచర్ల పాత్ర కీలకం

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

తరగతి గదుల్లో టీచర్ల పాత్ర కీలకమని, ఒక టీచర్ ఒక విద్యార్థి జీవితాన్ని పూర్తిగా మార్చే సామర్థం ఉంటుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో టీచర్స్ డే సందర్భంగా నిర్వహించిన గురుపూజోత్సవం కార్యక్రమంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పాల్గొన్నారు. స్వాగతం నృత్యం అనంతరం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి మన జిల్లాలో మిగిలి ఉన్న ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన మోలిక వసతుల కల్పన పనులు 6 నెలలో పూర్తి చేస్తామని అన్నారు. మన జిల్లాలో అవసరమైన మేర ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని, విద్యార్థులకు మెరుగైన బోధన అందించడంలో కీలకపాత్ర పోషించాలని కలెక్టర్ కోరారు. తరగతి గదులలో డిజిటల్ క్లాస్ రూమ్ అదనపు సౌకర్యం మాత్రమేనని, టీచర్లు మాత్రమే కేంద్రంగా తరగతి గదులు ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. పిల్లలకు మెరుగైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మోలిక వసతుల కల్పన గతంతో పోలిస్తే చాలా మెరుగైందని అన్నారు. పిల్లలు చదవడం, రాయడం అనర్గళంగా మాట్లాడటం నేర్పించడంలో కొంత వెనుకబడి ఉన్నామని అన్నారు. ఉపాధ్యాయులంతా కలిసి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో బోధనా పద్ధతులను ఇంప్రూవ్ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రస్తుత విద్యా సంవ త్సరంలో ప్రతి ప్రాథమిక పాఠశాలలో తొలిమెట్టు కార్యక్రమాన్ని పకడ్బం దీగా అమలు చేస్తూ కనీసం 80 శాతం విద్యార్థులకు కనీస విద్యా ప్రమా ణాలు ఉండేలా చూడాలని కలెక్టర్ ఉపాధ్యాయులను కోరారు. పిల్లలపై ఉపాధ్యాయులు చూపించే ప్రభావం జీవిత కాలం గుర్తుంటుందని అన్నారు. సమాజంలో చాలామంది జీవితాల్లో వెలుగు నింపే అవకాశం ఉపాధ్యాయులకు లభించిందని, దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 48 మంది టీచర్లకు ప్రశంస పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వేణు, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జడ్పీ సీఈవో నరేందర్, పాఠశాల ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్పీలకు వేతనాలతో పాటు పిఆర్సీ అమలు చేయాలి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ పరిదిలో పని చేస్తున్న రిసోర్స్ పర్సన్స్ లకు ప్రభుత్వ పరంగా నిధులు కేటాయించి గౌరవ వేతనాలు ఇచ్చి పి ఆర్ సి అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ పరిదిలో పనిచేస్తున్న సుమారు 6వేల మంది ఆర్ పి లు ప్రస్తుతం 6 వేల రూపాయలు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారము స్త్రీ నిధి వివిఎల్‌ఆర్ నుండి 6 వేల రూపాయలు వేతనాలు పొందుకున్నప్పటికీనిత్యము మహిళా సంఘాలను బలోపేతం చేస్తూ వారిలో ఆర్థిక పురోగతి సాధించడములో శక్తివంచదన లేకుండా కృషి చేస్తూ ప్రభుత్వానికి అవసరమైన అన్ని రకాల సర్వేలు నిర్వహించి సమగ్రమైన పూర్తి సమాచారాన్ని అందిస్తూ ప్రభుత్వ కార్యక్రమాలకు మహిళలను సమీకరించడములో ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించడములో గురుతరమైన బాధ్యతలను ప్రభుత్వ ఉద్యోగుల కంటే ఎక్కువగా మోస్తున్న తగిన గుర్తింపు శ్రమకు తగిన ఫలితం లభించడం లేదని ఇప్పటికైనాతెలంగాణ ప్రభుత్వంజీవో నెం. 164 ప్రకారం వి ఎల్ అర్ స్త్రీనిధి, లోకల్ బాడీ నిధుల నుండి ఆర్ పి లకు గౌరవ వేతనాలు ఇవ్వాలనే నిబంధనలను తొలగించి ఎస్ ఇ ఆర్ పి గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ వివో ఏ ల మాదిరిగా ప్రభుత్వపరంగా ప్రత్యేక నిధులు కేటాయించి గౌరవ వేతనాలు ఇవ్వడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఒకరమైన డ్రెస్ కోడ్ ఆర్పిలకు ఇవ్వాలిని ఆర్ పి లకు కనీసం 20 వేల రూపాయలు వేతనం పెంచాలని గత ప్రభుత్వము అన్ని రంగాల వారికి 30శాతం పిఆర్సి అమలు చేసి ఆర్ పి లకుమాత్రమే ఇవ్వలేదు అందువలన వి ఓ ఏ ల మాదిరిగా మెప్మా ఆర్ పి లకు పిఆర్సి ని అమలు చేయాలిని ఆర్ పి లకు ఆరోగ్య భద్రత కల్పించాలని, మూడు నెలలకొకసారి ఇసిల తీర్మాణము రద్దు చేయడంతో పాటుగా గౌరవ వేతనం స్వంత ఖాతాలోకి జమ చేయాలిని వాస్తవ పరిస్థితులను పరిశీలించి తమ సమస్యలను పరిష్కరించి న్యాయం చేయవలసిందిగా తెలంగాణ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆర్పీల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మన కోట సునీత తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు

# వారం రోజుల్లో మేడారం వస్తా..సీఎం రేవంత్ రెడ్డి

**మేడారం ఆలయ అభివృద్ధిపై సీఎం సమీక్ష.**
**ఈ వారంలో మేడారంకు వచ్చి క్షేత్రస్థాయి పరిశీలన చేస్తానన్న సీఎం.**
**మేడారం ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ ను సీఎంకు వివరించిన అధికారులు.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** మేడారం మహా జాతర నిర్వహణ పనుల పై సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించారు. జాతర నిర్వహణ సమయం సమీపిస్తున్న కొద్ది మేడారం జాతర అభివృద్ధి పనులపై సంబంధిత శాఖ అధికారులతో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రి సీతక్క గత కొద్ది రోజులుగా మేడారం మాస్టర్ ప్లాన్, మేడారం జాతరలో శాశ్వత నిర్మాణాలు, భక్తులకు కల్పించే సౌకర్యాలపై రాష్ట్రస్థాయిలో, జిల్లా స్థాయిలో సమావేశ నిర్వహిస్తున్నారు. దేశం మొత్తం గర్వించేలా మేడారం జాతర నిర్వహించాలని ఇప్పటికే పలుమార్లు మంత్రి సీతక్క అనేక వేదికలపై మేడారం జాతర ప్రాముఖ్యతను చాటి చెప్పిన విషయం పాఠకులకు విధితమే. ఈ క్రమంలో సోమవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో మేడారం ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ ను అధికారులు సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు.మేడారం మహా జాతర నాటికి భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఆలయాన్ని అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు.మేడారం అభివృద్ధికి సంబంధించి పలు నమూనాలను ఈ సందర్భంగా సీఎం పరిశీలించారు.గిరిజన సాంప్రదాయాలను గౌరవిస్తూ, ఆలయ పూజారుల సలహాలు సూచనలతోనే ఆలయ ప్రాంగణాన్ని అభివృద్ధి పరచాలన్నారు.మేడారంలో అభివృద్ధి పనులు 100 రోజుల్లో పూర్తయ్యేలా ప్రణాళికలు రూపొం దించాలని అధికారులను ఆదేశించారు. సహజత్వం ఉట్టిపడేలా పూర్తిగా సహజసిద్ధమైన రాతి కట్టడాలతో ఆలయ నిర్మాణాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఎంట్రీ, ఎగ్జిట్, పార్కింగ్ వసతులు ఉండాలన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని జంపన్న వాగులో నీరు నిలిచేలా ప్రాంతాలవారీగా చెక్ డ్యామ్ల నిర్మాణాలకు ప్రణాళికలు రూపొం దించాలని అధికారులను ఆదేశించారు. ఈ వారంలో మేడారంకు వచ్చి క్షేత్రస్థాయి పరిశీలన చేస్తానన్నారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు సూచించారు. మేడారం అభివృద్ధికి సంబంధించి స్థానిక సాంప్రదాయాలను గౌరవించడంతో పాటు, స్థానిక నిపుణులు, పూజారుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలని మరో మారు సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి నవరాత్రులకు స్వయంగా దుర్గాదేవిని మట్టితో తయారుచేసిన సంజీవయ్య

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



ఈనెల 22వ తారీకున ప్రారంభమయ్యే దుర్గాదేవి నవరాత్రులకి అమ్మవారిని తన చేతులతో తయారుచేసిన మల్యాల మండలం రాంపూర్ గ్రామానికి చెందిన దేశరాజు సంజీవాచార్యులు పలువురు అభినందిస్తున్నారు పలువురు అభినందిస్తున్నారు పలువురు అభినందిస్తున్నారు. స్వయంగా మట్టి విగ్రహాన్ని తయారుచేసి ఆ తయారీ విధానాన్ని వీడియోగా మలిచి దానికి ఒక కథని సమకూర్చగ సినీ సంగీత దర్శకులు కార్తీక్ కొడకండ్ల, సంగీతాన్ని సమకూర్చగా కుందనగిరి సృజన్ చారి, డిఓపి కాగా నమస్తే జగదేక మాత అనే పేరుతో దేశరాజు సంజీవ చారి అనే యూట్యూబ్ ఛానల్ లో ఈనెల 10వ తారీకున పూర్తి వీడియో విడుదలకు సిద్ధం కాగా సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ చేతుల మీదుగా ప్రోమో రిలీజ్ చేయడం జరిగింది కార్యక్రమానికి రాంపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి, దేశరాజు సంజీవాచార్యులు, కుందనగిరి సృజన్ చారి, బండి రమేష్ మిరుప శేఖర్, పులి రాము, కనక పూర్ణ హాజరయ్యారు, కలెక్టర్ సత్య ప్రసాద్ కి ధన్యవాదాలు తెలిపారు.

# నాణ్యమైన విద్య,పౌష్టిక ఆహారాన్ని అందించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.**

**అధికారులు హాస్టల్స్, పాఠశాలలను తరచూ తనిఖీలు చేయాలి.**
**వార్డెన్ నుండి డిఈఓ వరకువిధులు సక్రమంగా నిర్వహించాలి.**
**అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సోమవారం డి,ఏపిఓ,ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ప్రభుత్వ, ఆశ్రమ పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్ళ, హాస్టల్స్ లలో విద్యార్థులకు నాణ్యమైన విద్య తో పాటు పౌష్టిక ఆహారాన్ని అందించాలనీ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు అందిస్తున్న విద్య,ఆహారం పై అధికారులు హాస్టల్స్, పాఠశాలలు తరచూ తనిఖీలు చేయాలని సూచించారు.వార్డెన్ నుండి డిఈఓ వరకు అందరు విధులు సక్రమంగా నిర్వహించాలని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రతి రోజు మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నారా.. అని ప్రశ్నించారు.హాస్టల్స్ పరిసరాలు శుభ్రత, విద్యార్థులకు విద్యానందిస్తున్న తీరును పరిశీలించాలని అన్నారు. తనిఖీలో సిబ్బంది పని తీరు సరిగా లేకుంటే చర్యలు తీసుకోవాలని లేనిచో, మీ పై చర్యలు తీసుకోబడతాయనీ కలెక్టర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్.మహేందర్ జి, ఏపిఓ వసంత రావు, డిఈఓ సిద్ధార్థ రెడ్డి, ఎస్సీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్ నాయక్, బిసి, మైనార్టీ వెల్ఫేర్ అధికారి సర్దార్ సింగ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి.

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**గృహ నిర్మాణ శాఖ 13, భూ సమస్యలు 10, పెన్షన్ 09, ఉపాధి కల్పనకు 02,ఇతర ఇతర శాఖలు 15.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త** కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావులతో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్జీదారుల నుండి ధరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం 49 ధరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి సంబంధిత శాఖ అధికారులు వేగవంతంగా అర్జీ దారుల సమస్యలు పరిష్కరించడానికి చొరవచూపాలని సంబంధిత శాఖ అధికారుల జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఆర్డీఓ వెంకటేష్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎఫ్ చెక్ ఇప్పించిన ఏఎన్ఎస్ జిల్లా అధ్యకుడు కుంజ మహేష్.

**ప్రాజెక్ట్ అధికారి సేవల పట్ల హర్షం వ్యక్తం చేసిన మహేష్..**



**వెంకటాపురం,ప్రభాత వార్త** వెంకటాపురం(నూగూర్) మండల పరిధిలో ఉన్న లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఆదివాసీ మహిళా ఇర్ప్ర.లక్ష్మి వాగు దాటుతున్న సమయంలో వరద ఉధృతికి వాగులో పడిపోయి ఆగస్టు 13 న చనిపోయింది. బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలని ఏటూరునాగారం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి చిత్ర మిశ్రా ని ఆదివాసీ నవనిర్మాణ సేన జిల్లా అధ్యక్షులు కుంజ మహేష్ కోరినట్లు తెలిపారు.ఏఎన్ఎస్ జిల్లా అధ్యక్షులు కుంజ మహేష్ ప్రతి పాదన మేరకు ప్రాజెక్ట్ అధికారి చిత్ర మిశ్రా బాధిత కుటుంబానికి ఇరవై ఐదు వేల రూపాయలు టిఆర్ఎఫ్ నిధుల కింద మంజూరు చేసినారని ప్రకటనలో తెలిపారు. సోమవారం ఇరవై ఐదు వేల రూపాయల చెక్ ని ఏపిఓ వసంత రావు చేతుల మీద నుండి కుంజ మహేష్ ఇర్ప ముత్తయ్యకు అందజేశారు. అనంతరం కుంజ మహేష్ మాట్లాడుతూ ఏటూరునాగారం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్పందించి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. గతంలో మొక్కజొన్న రైతులు చనిపోయిన సందర్భంలో కూడా టిఆర్ఎఫ్ నిధుల నుండి 125000 వేల రుపాయలు తక్షణ సహాయం కింద అందించినట్లు మహేష్ తెలిపారు. లక్ష్మీపురం గ్రామానికి ఒక పాఠశాల కూడా మంజూరు చేయాలనీ,రోడ్డు మార్గం ఏర్పాటు చేయాలని ప్రాజెక్ట్ అధికారిని మహేష్ కోరినట్లు తెలిపారు.

## ఇంటింటి సర్వే నిర్వహించిన వైద్య బృందం..

**వెంకటాపురం అర్బన్,ప్రభాత వార్త**



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదిర వైద్య అధికారి భాస్కర్ ఆదేశాల మేరకు సోమవారం ఇంటింటి సర్వే నిర్వహించారు. ఒక్కొక్క ఆశా కార్యకర్త 20 ఇళ్లను సందర్శించాలని మాతా శిశు సంరక్షణ వైద్య అధికారి డాక్టర్ భాస్కర్ ఆశా కార్యకర్తలకు సూచించారు.సర్వేలో భాగంగా కుటుంబ సభ్యుల ఆరోగ్య సమస్య అడిగి తెలుసుకోవాలని,వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.కాచి చల్లార్చిన నీళ్లని త్రాగాలని, వేడి ఆహారమే భుజించాలని గ్రామస్తులకు సూచించారు. శాంతినగర్ , ఎస్సీ మరిగూడెంలో వైద్యశిబిరం నిర్వహించామని తెలిపారు. గర్భవతులు ఆరుగురు బాలింతలు ఇద్దరు, మధుమేహం, రక్త పోటు వ్యాధిగ్రస్తులకు మందులు అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో 49 మందికి వైద్య పరీక్షలు చేసినట్టు వైద్యుడు భాస్కర్ తెలిపారు.హెల్త్ సూపర్ వైజర్ కోటి రెడ్డి, స్టాఫ్ నర్స్ స్వప్న, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ నెల 10న స్థానిక సంస్థల తుది ఓటరు జాబితా.

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తన కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ... రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ఇప్పటికే ఓటరు జాబితా ప్రదర్శన చేయడం జరిగిందన్నారు. ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని సూచించారు. వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు చేర్పులు జరిపిన మీదట సెప్టెంబర్ 10వ తుది జాబితా వెలువరిస్తామని సూచించారు. మండల స్థాయిలో నిర్వహించిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కూడా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరడం జరిగిందన్నారు. తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డిప్యూటీ సిఈఓ రాజు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఈ నెల 11,12 తేదీలలో జరుగు బ్యాలెట్ ఉద్యమంలోపాల్గొనండి

**సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

ఈ నెల 11,12 తేదీలలో జరుగు బ్యాలెట్ ఉద్యమంలో పాల్గొనాలని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి పిలుపునిచ్చారు. సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 11, జిడికె 1, 3వ గనులపై సోమవారం గేట్ మీటింగ్‌లు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సొంతిల్లు అమలు కోసం గత కొన్ని సంవత్సరాల నుంచి సిఐటియు పోరాటం నిర్వహిస్తున్న సంగతి అందరికీ తెలిసిందేనని అన్నారు. అందులో భాగంగానే ఈ నెల 11, 12 తేదీలలో కార్మికుల అభిప్రాయ సేకరణ కోసం బ్యాలెట్ ఉద్యమం చేపట్టామని, ఈ ఉద్యమంలో కార్మిక సంఘాలు కలిసి రావాలని కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని



పిలుపునిచ్చారు. కార్మిక సంఘాలన్నీ కలిసి వస్తే కార్మికుల చిరకాల కోరిక సొంతిల్లు సాధ్యమై తీరుతుందని అన్నారు. ఆ పేరు ఆ క్రెడిట్ మాకే రావాల్సిన అవసరం ఏమీ లేదని, కార్మికులకు సొంతిల్లు సాధ్యమైతే చాలని కార్మిక సంఘాలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 1 అధ్యక్ష కార్యదర్శులు ఆరెపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు మేదరి సారయ్య, తోట నరహరిరావు, ఆసరి మహేష్, జెల్ల గజేంద్ర, అనబోయిన శంకరన్న, జంగాపెల్లి మల్లేష్, నవీన్ కుమార్, మహేందర్ రాజు, మునుకుంట్ల రామన్న, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**



అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాపూర్ గ్రామైక్య సంఘంకు ప్రత్యేక అభినందనలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**




పెద్దాపూర్ గ్రామైక్య సంఘం కు ప్రత్యేక అభినందనలు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం పెద్దాపూర్ గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు డి.విజయను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సెప్టెంబర్ 5 హైదరాబాద్ శిల్పారామం లో జరిగిన గురుపూజ మహోత్సవం కార్యక్రమంగా ముఖ్యమంత్రి చేతులమీదుగా వివిధ రంగాల్లో రాణించిన మహిళలకు ప్రశంస పత్రాలు సన్మానం చేయడం జరిగిందని, మన పెద్దపల్లి జిల్లాలో పెద్దాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మీనరసింహా గ్రామైక్య డి. విజయను సీఎం సన్మానించారు. అతి తక్కువ సమయంలో ఆదర్శ పాఠశాలను ఆధునికరించడం, 2024 లోనే జిల్లాలోని అత్యధికంగా ధాన్యం సేకరించడంతో గడువులోగా స్కూల్ యూనిఫామ్ అందజేయడం సంక్షేమ పథకాల అమలు వనమహోత్సవం అక్షరాస్యతలు చురుగ్గా వ్యవహరిస్తున్నందుకు విజయకు రాష్ట్ర ప్రభుత్వం పురస్కారం అందించిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేతుల మీదుగా అవార్డు స్వీకరించిన మహిళా సంఘం ప్రతినిధికి కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ కాళిందిని, అడిషనల్ డిఆర్‌డిఓ రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మాల సామాజిక వర్గానికి రోస్టర్ విధానాన్ని రద్దు చేయాలి

## పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు ధర్నా

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



మాల సామాజిక వర్గానికి రోస్టర్ విధానాన్ని రద్దు చేయాలని జై భీమ్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు కట్టెకోల మధు డిమాండ్ చేశారు. పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు సోమవారం మాల మహానాడు నాయకులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు.అనంతరం క్యాంప్ కార్యాలయంలో వినతి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోస్టర్ విధానాన్ని 16కు తగ్గించాలని, జీవో 99ని వెంటనే సవరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు మాదాసు చందు, కాసార్ల సాంబ శివరావు, చెవుల రాజయ్య, దాసరి రాజయ్య, గీసా రాజు,బి. రమేష్, బందేల శ్రీనివాస్, బి.కుమార్ పాల్గొన్నారు.

## ఎఎన్ఎంలపై పని భారం తగ్గించాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం**

**కలెక్టరేట్ ముందు ఎఐటియుసి ధర్నా**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**




ఎఎన్ఎంలపై పని భారం తగ్గించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ముందు ఎఎన్ఎంలు ఎఐటియుసి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, ఎఐటియుసి జిల్లా జనరల్ సెక్రటరీ కడారి సునీల్ మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎఎన్ఎంలపై పని భారం మోపడానికి రాష్ట్ర ప్రభుత్వం మ్యుబైల్ యాప్ ఎన్‌సిడి యాప్‌లతో పేషంట్లను రెగ్యూలర్‌గా అప్‌డేట్ చేయాలని, మ్యుబైల్ ఓటీపీలతో స్కాన్ చేయాలని కండిషన్లు పెట్టడం ఉద్యోగులపై పని భారం మోపడమేనని అన్నారు. ప్రభుత్వ విధివిధానాలతో ఎఎన్ఎంలపై తీవ్ర పని భారం పడుతుందని అన్నారు. దీన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో ఎఐటియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ పూసాల రమేష్, ఎఎన్ఎంల జిల్లా అధ్యక్షురాలు స్వైలాబ్ రాణి, స్వరూప, రమ, భారతి, సుజాత, శైలజ, సంతోషం, జ్యోత్స్న, రాజేశ్వరీ తదితరులున్నారు.

## సెయింట్ జోసెఫ్ స్కూల్ హెడ్మిసెస్ ఆశాలతాకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



సెయింట్ జోసెఫ్ స్కూల్ హెడ్మిసెస్ ఆశాలతాకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. గత 38 సంవత్సరాలుగా ఉపాధ్యాయ రంగంలో ఎన్నో వేల మంది విద్యార్థులకు విద్యానందిస్తున్నారు. ఈ సేవలను గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తరపున జిల్లా విద్యాశాఖ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా పెద్దపల్లి కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో ఆశాలతకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఇచ్చి సత్కరించింది. జిల్లా విద్యాధికారి మాధవి, జిల్లా కలెక్టర్ శ్రీ కోయ హర్ష చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ట్రస్మా నాయకులు అభినందించారు.

## ఘనంగా ఫిజియోథెరపీ డే

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**



ప్రపంచ ఫిజియోథెరపీ డే సందర్భంగా పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో డిసిహెచ్‌ఎస్ అండ్ డిఎంహెచ్‌ఓ ఆధ్వర్యంలో ఫిజియోథెరపీ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిజియోథెరపీ ఉపయోగాలు, దాని ప్రాముఖ్యతని వివరించారు. ఫిజియోథెరపీస్టులు డాక్టర్ శ్రావణి, డాక్టర్ మోనిక, డాక్టర్ ఆయేషా సిద్దికిలను సన్మానించారు. ఈ సందర్భంగా సూపరిటెండెంట్ డాక్టర్ శ్రీధర్‌బాబు మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా ఫిజియోథెరపీ సేవలు గణనీయంగా పెరిగాయన్నారు. ప్రత్యేక చొరవ, పర్యవేక్షణ వల్ల ఆధునిక పరికరాలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. గతంలో నెలకి 200 పేషంట్స్‌కి సేవల అందించే హాస్పిటల్ ఇప్పుడు నెలకి 600కి పెరిగాయని, ప్రజలు ఈ ఆధునిక పరికరాలు, సేవలు వినియోగించుకోవాలని సూచించారు.

## అధికారులు, గుర్తింపు సంఘం ప్రతినిధుల సందర్శన

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



గోదావరిఖని జిఎం కాలనీ కంపెనీ క్వార్టర్లలో నివసిస్తున్న కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు పాత సూపర్ బజార్ పరిసర ప్రాంతంలో మినీ కమ్యూనిటీ హాలు నిర్మాణ స్థల ప్రతిపాదన కోసం అధికారులు, గుర్తింపు సంఘం ప్రతినిధులు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా మినీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ అంచనా వ్యయం గురించి సందర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, సివిల్ ఎస్ఇ వసంత్ కుమార్, ఏఐటియుసి డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, బ్రాంచి సెక్రటరీ ఆరెల్లి పోశం, మహేష్, వెంకట రెడ్డి తదితరులున్నారు.

## అనంతపద్మనాభునికి ప్రత్యేక పూజలు

**హుజూర్ నగర్ రూరల్ ,సెప్టెంబర్ 8 ,ప్రభాతవార్త:**

హుజూర్‌నగర్ మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీఆదివరాహ లక్ష్మీ నరసింహవేణుగోపాలస్వామి దేవస్థానంలో శ్రీ అనంతపద్మనాభ స్వామి వారికి అభిషేకము, ప్రత్యేక పూజలు నిర్వహించారు.సోమవారం ఉదయం స్వామివారికి అర్చకులు అభిషేకము,పూలదండ అలంకరణ, వస్త్రాలంకరణ సహితంగా ఫల నివేదన చేశారు.స్వామివారి పూజ కార్యక్రమాన్ని హుజూర్ నగర్ పట్టణానికి చెందిన మేరీగా అశోక్,సత్యవతి దంపతులు,వారి కుమార్తెలు మనోజ్ఞ. దావ్వి లు చేయించారు.